# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక


అమలాపురం | సంపుటి : 10 సంచిక : 84 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | గురువారం 15 మే 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 84 15-05-2025 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-




భూమికి అదే డెడ్ లైన్...
జపాన్ పరిశోధకుల అధ్యయనం

2 లో..



## శత్రు డ్రోన్లకు చెక్!

'భార్గవాస్త్ర' ప్రయోగం విజయవంతం

స్వదేశీ కౌంటర్ డ్రోన్ వ్యవస్థ 'భార్గవాస్త్ర'

సోలార్ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ లిమిటెడ్ అభివృద్ధి

ఒడిశాలో విజయవంతమైన పరీక్షలు

డ్రోన్ల సమూహాలను సమర్థంగా ఛేదించనున్న భార్గవాస్త్ర

న్యూఢిల్లీ, మే 14 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

దేశ రక్షణ రంగంలో మరో ముందడుగు పడింది. శత్రు డ్రోన్ల సమూహాలను సమర్థంగా ఎదుర్కొనేందుకు పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన 'భార్గవాస్త్ర' కౌంటర్ డ్రోన్ వ్యవస్థను విజయవంతంగా పరీక్షించారు. సోలార్ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ లిమిటెడ్ (ఎస్‌డీఏఎల్) ఈ అత్యాధునిక వ్యవస్థను అభివృద్ధి చేసింది. ఇటీవలి కాలంలో పెరుగుతున్న డ్రోన్ల ముప్పును ఎదుర్కోవడంలో ఇది కీలక పాత్ర పోషించనుంది. ఒడిశాలోని గోపాల్‌పుర్ వద్ద గల సీవార్డ్ ఫైరింగ్ రేంజ్‌లో ఈ పరీక్షలు జరిగినట్లు ఆర్మీ ఎయిర్ డిఫెన్స్ అధికారులు

- తరువాయి 2లో..

## సింధూ జలాలపై కాళ్ల బేరానికి పాకిస్థాన్!


### భారత్‌కు విజ్ఞప్తి చేస్తూ లేఖ

సింధూ జలాల ఒప్పందంపై భారత్‌ను పునఃపరిశీలించమని కోరిన పాకిస్థాన్

జలాల నిలిపివేతతో తీవ్ర కరవు తప్పదని పాక్ జలవనరుల శాఖ ఆందోళన


ఈ విషయంపై చర్చలకు సిద్ధమని భారత ప్రభుత్వానికి పాక్ లేఖ

న్యూఢిల్లీ, మే 14 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



సింధూ నదీ జలాల ఒప్పందం విషయంలో ఇదివరకు దూకుడుగా వ్యవహరించిన పాకిస్థాన్ వైఖరిలో మార్పు వచ్చినట్లు కనిపిస్తోంది. ఒప్పందాన్ని నిలిపివేస్తే ఎదురయ్యే తీవ్ర పరిణామాలను గ్రహించిన ఆ దేశం, ఈ అంశంపై తన నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని భారత్‌ను అభ్యర్థించింది. సింధూ జలాల విషయంలో తగ్గేది

- తరువాయి 2లో..



## నూతన సీజేఐగా జస్టిస్ బీఆర్ గవాయ్...

శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోదీ

సుప్రీంకోర్టు నూతన ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్

రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణ స్వీకారోత్సవం

హాజరైన ప్రధాని నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ, మే 14 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

భారతదేశ నూతన ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ)గా జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ (బీఆర్ గవాయ్) ప్రమాణ స్వీకారం చేశారు. ఈ నియామకంతో దేశ సర్వోన్నత న్యాయస్థానం



- తరువాయి 2లో..

## హైటెక్‌ను ఫాలోకావాలి

- రైతులకు టెక్నాలజీ తోడ్పడాలి %-% చంద్రబాబు
- పశు సంవర్ధనలో ఎంట్రపెన్యూమర్స్ రావాలి
- ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో వేగంగా అభివృద్ధి
- రైతులకు ఉపయోగపడే వాట్సాప్ టెక్నాలజీ రావాలి
- మారిటైం ప్రాజెక్టులపైనా దృష్టిపెడుతున్నాం
- విజయవాడలో ఏఐ కాంక్లేవ్.. ప్రసంగించిన సీఎం
- సంపద ఉన్నవారు సమాజానికి కొంతైనా పంచాలి
- ఆర్థిక చేయూతనివ్వాలని చంద్రబాబు పిలుపు



అమరావతి మే 14 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ప్రపంచంలో యువత ఎక్కువగా ఉండేది భారత్‌లోనే అని సీఎం చంద్రబాబు అన్నారు. ఆర్థిక సంస్కరణలతో ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యం వచ్చిందని చెప్పారు. అప్పుడప్పుడే వస్తున్న ఐటీని సద్వినియోగం చేసుకున్నామన్నారు. విజయవాడలో పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన టెక్ ఏఐ కాంక్లేవ్‌కు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగిస్తూ.. టెక్నాలజీని అందరూ ఫాలో కావాల్సిందేనని చెప్పారు. గతంలో ఎంట్రపెన్యూర్‌లను ప్రోత్సహించుకోవడానికి జీఎఫ్ఎస్టి లాంటి సంస్థను

- తరువాయి 2లో..



## తెలుగు రాష్ట్రాల్లో భిన్న వాతావరణ పరిస్థితులు

హైదాబాద్, మే 14 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

రెండు తెలుగు రాష్ట్రాల్లో భిన్న వాతావరణ పరిస్థితులు నెలకొన్నట్లు వాతావరణశాఖ పేర్కొంది. ఉత్తర దక్షిణ ద్రోణి ప్రభావంతో ఉపరితల చక్రవాక ఆవర్తనాల ప్రభావంతో తెలంగాణలో వర్షాలు పడతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. తెలంగాణ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని, పశ్చిమ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసినట్లు వాతావరణశాఖాధికారి ధర్మరాజు తెలిపారు. రుతుపవనాల ఆగమనంతో గత రెండు రోజులుగా నికోబార్ దీవుల్లో వర్షాలు పడుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో కొన్నిచోట్ల పిడుగులతో కూడిన భారీ వర్షాలు, మరికొన్ని చోట్ల ఎండల ప్రభావం చూపే అవకాశం ఉందని విపత్తుల

- తరువాయి 2లో..



## రాష్ట్రపతి ముర్మును కలిసిన సీడీఎస్, త్రివిధ దళాధిపతులు

న్యూఢిల్లీ, మే 14 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

భారత్– పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతల వేళ %ొ% దేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్మును "ఛీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టేట్" (సీడీఎస్) అనిల్ చౌహాన్, త్రివిధ దళాధిపతులు కలిశారు. వీరిలో సైన్యం అధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది, వైమానిక దళాధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్, నావికాదళాధిపతి అడ్మిరల్ దినేష్ కె.త్రిపాఠి ఉన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ముర్మును కలిసిన అధికారులు "ఆపరేషన్ సిందూర్" విజయం గురించి వివరించారు. ఉగ్రవాదంపై భారతదేశం ప్రతిస్పందించిన తీరును, సాయుధ దళాల శౌర్యం, అంకితభావాన్ని రాష్ట్రపతి ప్రశంసించారు.

## పండుగ వాతావరణంలో తెదేపా మహానాడు

### ఏర్పాట్లపై మంత్రి లోకేశ్ సమీక్ష



అమరావతి మే 14 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

తెలుగుదేశం పార్టీ మహానాడుకు ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. మహానాడును మే 27 నుంచి 29 వరకు కడపలో పండుగ వాతావరణంలో నిర్వహించనున్నట్లు మంత్రి, తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తెలిపారు. మహానాడు ఏర్పాట్లపై పొలిట్ బ్యూరో సమావేశానికి ముందు ఆయన మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో మహానాడు కమిటీల కన్వీనర్లు, కో కన్వీనర్లతో సమావేశమయ్యారు. మహానాడు ఏర్పాట్ల గురించి నేతలతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా పలువురు మంత్రులు, సీనియర్ నేతలకు బాధ్యతలు అప్పగించారు. పొలిట్ బ్యూరో సమావేశంలో మహానాడు ఏర్పాట్లపై మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలోని మంత్రుల కమిటీ నివేదిక ఇవ్వనుంది.

ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. "ఏటా మహానాడును పండుగ వాతావరణంలో నిర్వహిస్తున్నాం. పార్టీ కష్టకాలంలో ఉన్నా, అధికారంలో

- తరువాయి 2లో..



## విజయవాడ, విశాఖ మెట్రోలకు లైన్ క్లియర్

రుణాలు ఇచ్చేందుకు ముందుకొచ్చిన విదేశీ బ్యాంకులు

బ్యాంకుల ప్రతినిధులతో ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ ఎండీ సమావేశం

విశాఖ మెట్రోకు రూ.6,100 కోట్లు

విజయవాడ మెట్రోకు రూ.5,900 కోట్లు

రుణాలు సమీకరించాలని నిర్ణయం

2 లో..

## తిరుపతి ఐఐటి విస్తరణ

### కేంద్ర కేబినేట్ ఆమోదం

న్యూఢిల్లీ, మే 14 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

కేంద్రం ఎపికి మరో శుభవార్త వినిపించింది.. తిరుపతిలోని ఐఐటి విస్తరించాలని నిర్ణయించింది.. ఈ మేరకు నేడు మోదీ అధ్యక్షత జరిగిన కెబినేట్ భేటిలో ఆమోద ముద్ర వేసింది.. ఇక ఈ కేబినేట్ లో సెమీ కండక్టర్ పరిశ్రమలను ప్రొత్సహించాలని



- తరువాయి 2లో..

జనరల్ న్యూస్
https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక

## సంపాదకీయం

# సేంద్రియ సాగులో హిమాచల్ నమూనా

హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు ఒక ట్రెండ్ సెట్టర్. నేను రాజ కీయాల గురించి మాట్లాడటం లేదు. సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులకు గీటు రాయి లాంటి ధరల వ్యవస్థను రూపొందించడంలో ఆయన చేపట్టిన మార్గదర్శక పాత్రను ప్రస్తావిస్తున్నాను. రసాయన వ్యవసాయం నుండి స్థిరమైన, ఆరోగ్యకరమైన పర్యావరణ అనుకూల వ్యవసాయ వ్యవస్థల వైపు పరి వర్తన చెందడానికి ఇది కచ్చితమైన మార్గం.

2022 డిసెంబర్‌లో హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్య తలు స్వీకరించినప్పటి నుండి, పర్వత ప్రాంతంలో సేంద్రియ వ్యవ సాయాన్ని ప్రోత్సహించడానికి సుఖు చేసిన ప్రయత్నాలను నేను ఆసక్తితో అనుసరించాను. పదవీ బాధ్యతలు స్వీకరించిన వెంటనే, సేంద్రియ ఆవు, గేదె పాలకు రూ. 45, రూ. 55 చొప్పున సేకరణ ధర పెట్టారు. ఇది మంచి ప్రారంభం.

ఇటీవలి బడ్జెట్‌లో ఆ ధరలను లీటరుకు మరో ఆరు రూపాయలు రెంటికీ పెంచడం హృద్యం గమం. ఆ తర్వాత ఆయన సేంద్రియ మొక్కజొన్న, గోధుమలను సేకరించడానికి కనీస మద్దతు ధరను వరుసగా కిలోకు రూ. 30, కిలోకు రూ. 40 చొప్పున ప్రకటించారు. మళ్లీ వాటిని రూ. 30 నుండి రూ. 40కి, 40 నుండి రూ. 60కి పెంచారు. అదనంగా, గోధుమలను, మొక్కజొన్నలను కొనుగోలు కేంద్రాలకు తీసుకెళ్లడానికి కిలోకు రెండు రూపాయల రవాణా రాయితీని ప్రకటించారు.

### సేంద్రియ సాగుకు ధరే ఊతం

పర్యావరణ అనుకూల వ్యవసాయ పద్ధతులను అవలంబించే రైతులకు అధిక ధరలు ప్రకటించడం వల్ల పంట రాబడిలో గణనీ యమైన పెరుగుదలకు వీలు కలుగుతుంది. ముఖ్యమైన విషయం ఏమిటంటే, వ్యవసాయాన్ని ఇంటెన్సివ్ వ్యవసాయ పద్ధతుల నుండి పర్యావరణ అనుకూల వ్యవస్థలకు మార్చాలనే ప్రయత్నాలకు ధర ప్రోత్సాహకాలు మరింత ఊతమిస్తాయి. కొన్ని రోజుల క్రితం, సేంద్రియ పసుపు రైతుల కోసం హిమా చల్ ప్రదేశ్ సీఎం ఒక రిజిస్ట్రేషన్ ఫారమ్‌ను ప్రారంభించారు. సేంద్రియ పసుపునకు కనీస మద్దతు ధర కిలోకు రూ. 90గా నిర్ణయించారు. మార్కెట్ ధర కిలోకు రూ. 25 నుండి రూ. 30 వరకు మాత్రమే ఉంది. ధరలలో గణనీయమైన పెరుగుదల సేంద్రియ పసుపు ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది.

కోవిడ్%-%19 మహమ్మారి తర్వాత, ప్రజలు శరీర రోగనిరోధక శక్తిని పెంపొందించుకోవడంలోని ప్రాముఖ్యతను గ్రహించిన తర్వాత, సేంద్రియ పసుపునకు డిమాండ్ పెరిగింది. ముడి పసుపు ప్రాసెసింగ్‌ను రాష్ట్ర సంస్థలు 'హిమాచల్ హల్దీ' పేరుతో విక్రయిస్తాయని సుఖు వెల్లడించారు. గతంలో సేంద్రియ మొక్కజొన్న కోసం ఇలాంటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీంట్లో భాగంగా తుది ఉత్పత్తులను ఐదు కిలోలు, 120 కిలోల సంచులలో విక్రయిస్తారు.

2025%-%26 నాటికి లక్ష మంది రైతులను సేంద్రియ వ్యవసాయంలోకి తీసుకురావాలనే లక్ష్యం ఉన్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం దూకు డుగా ముందుకు సాగకపోవడం నాకు సంతోషం కలిగిస్తోంది. హామీ ఇచ్చిన ధరలను అందించడం, ప్రత్యేక ప్రాసెసింగ్‌ను, మార్కెటింగ్‌ను నిర్ధారించడం ద్వారా ప్రభుత్వ మద్దతుతో నెమ్మదిగానే కానీ స్థిరమైన ప్రయత్నం చేయడం అవసరం. కాగితంపై మాత్రమే మిగిలే అసాధ్య మైన లక్ష్యాలను ప్రకటించడం కంటే ఇది చాలా మంచిది.

రాజకీయాలకు అతీతంగా, పర్యావరణ అనుకూల వ్యవసాయ వ్యవస్థల వైపు మళ్లాల్సిన సమయం ఆసన్నమైంది. సహజ వ్యవసా యంలో నిమగ్నమైన అనేక వ్యవసాయ సమూహాలు ఇప్పటికే సాను కూల ఫలితాలను చూపిస్తున్నప్పటికీ, తక్కువ మార్కెట్ ధరల కార ణంగా ఈ ప్రయత్నం వీగిపోయింది. ఈ తరుణంలో హిమాచల్ ప్రదేశ్ పాటించవలసిన ధరల చట్రాన్ని అందించింది. సేంద్రియ సాగుదారులకు అధిక ఆదాయం రావడానికి తక్కువ ఉత్పత్తి ఖర్చుపై ఆధారపడటానికి బదులుగా, తక్షణ అవసరం ఏమిటంటే అధిక హామీ ధరను అందించడం. అంతే తప్ప తక్కువ సాగు ఖర్చు అవస రమనే వాదన పనిచేయదు.

నీతి ఆయోగ్ కూడా సహజ వ్యవసాయ విస్తరణను అభినంది స్తోంది. కానీ సాగుదారులకు ఆకర్షణీయమైన ధర అవసరాన్ని అది విస్మరించింది. అందుకే హిమాచల్ ప్రదేశ్ సీఎం ప్రారంభించిన కార్యక్రమంలో కొత్తదైన సానుకూల ధోరణిని నేను చూస్తున్నాను. మార్కెట్లు సామర్థ్యాన్ని, నాణ్యతను ప్రోత్సహిస్తాయనే తప్పుడు నమ్మకం ఉన్నప్పటికీ, సేంద్రియ రైతులకు సరైన, హామీ ఇవ్వబడిన ధరలను నిర్ణయించడానికి ప్రభుత్వ జోక్యం అవసరం.

# భూమికి అదే డెడ్ లైన్... జపాన్ పరిశోధకుల అధ్యయనం

**మరో 100 కోట్ల సంవత్సరాల్లో భూమిపై ఆక్సిజన్ మాయం**
**జీవరాశి మనుగడ అసాధ్యం**
**వయసు పైబడే కొద్దీ క్రమంగా మరింత వేడిగా మారనున్న సూర్యుడు**

భూగోళం భవిష్యత్తుపై జపాన్‌లోని టోహో విశ్వవిద్యాలయ పరిశోధకులు ఆందోళనకరమైన విషయాలను వెల్లడించారు. సుమారు ఒక బిలియన్ (వంద కోట్ల) సంవత్సరాల తరువాత భూమిపై ప్రాణవాయువు అదృశ్యమవుతుందని, తద్వారా ప్రస్తుతం ఉన్న జీవరాశి మనుగడ అసాధ్యంగా మారుతుందని తమ అధ్యయనంలో తేల్చారు. నాసా (%చీూూూ%)కు చెందిన గ్రహ నమూనాలను ఉపయోగించి చేసిన ఈ పరిశోధన వివరాలు ప్రఖ్యాత సైంటిఫిక్ జర్నల్ 'నేచర్ జియోసైన్స్' లో 'ది ఫ్యూచర్ లైఫ్‌స్పాన్ ఆఫ్ ఎర్త్స్ ఆక్సిజనరేటెడ్ అట్మాస్ఫియర్' (భూమి ఆక్సిజన్ సహిత వాతావరణ భవిష్య జీవితకాలం) పేరుతో ప్రచురితమయ్యాయి. టోక్యోలోని టోహో విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న కజుమి ఒజాకి నేతృత్వంలోని శాస్త్రవేత్తల బృందం, సూర్యుడి వయసు పెరిగే కొద్దీ భూ వాతావరణంలో సంభవించే మార్పులను అంచనా వేయడానికి సుమారు 400,000 అనుకరణలు (సిమ్యులేషన్లు) నిర్వహించింది. ఈ విశ్లేషణ ద్వారా భూమిపై ఆక్సిజన్ స్థాయిలు గణనీయంగా పడిపోయే సమయం గురించి ఒక అంచనాకు వచ్చారు.



### ఆక్సిజన్ క్షీణతకు కారణాలు:

ఈ అధ్యయనం ప్రకారం, సూర్యుడు వయసు పైబడే కొద్దీ క్రమంగా మరింత వేడిగా, ప్రకాశవంతంగా మారతాడు. ఈ సౌర వికిరణం పెరుగుదల భూమి వాతావరణంపై తీవ్ర ప్రభావం చూపుతుంది, ఇది పలు మార్పులకు దారితీస్తుంది: నీరు ఆవిరైపోవడం: పెరిగిన ఉష్ణోగ్రతల కారణంగా భూమిపై ఉన్న జలాశయాల నుండి నీరు వేగంగా ఆవిరై, వాతావరణంలో నీటి ఆవిరి స్థాయిలు పెరుగుతాయి. ఉష్ణోగ్రతల పెరుగుదల: భూ ఉపరితల ఉష్ణోగ్రతలు పెరిగి, జీవరాశి మనుగడకు ప్రతికూల పరిస్థితులు ఏర్పడతాయి. కార్బన్ చక్రానికి అంతరాయం: అధిక వేడి కార్బన్ చక్రాన్ని బలహీనపరుస్తుంది. వాతావరణంలోని కార్బన్ డయాక్సైడ్ (CO2)ను నియంత్రించడంలో ఈ చక్రం కీలక పాత్ర పోషిస్తుంది. మొక్కలు నశించడం: కార్బన్ చక్రం దెబ్బతినడంతో, కిరణజన్య సంయోగక్రియ ద్వారా ఆక్సిజన్‌ను ఉత్పత్తి చేసే మొక్కలు నశించిపోతాయి, ఫలితంగా ఆక్సిజన్ ఉత్పత్తి నిలిచిపోతుంది.

### వాతావరణంలో మార్పులు:

కార్బన్ చక్రం క్షీణించిన తరువాత, భూ వాతావరణం అధిక మీథేన్, తక్కువ ఆక్సిజన్‌తో కూడిన ఆదిమ కాలం నాటి భూమి స్థితికి చేరుకుంటుందని పరిశోధన వెల్లడించింది. కిరణజన్య సంయోగక్రియ చేసే జీవుల విస్తరణ కారణంగా భూమి వాతావరణం ఆక్సిజన్‌తో సమృద్ధిగా మారిన 'గ్రేట్ ఆక్సిడేషన్ ఈవెంట్'కు ముందున్న పరిస్థితులను ఇది పోలి ఉంటుంది. ఒక కీలక దశకు చేరుకున్న తర్వాత, కొన్ని వేల సంవత్సరాల వ్యవధిలోనే భూమిపై ఆక్సిజన్ వేగంగా క్షీణిస్తుందని సిమ్యులేషన్లు అంచనా వేస్తున్నాయి. ఆక్సిజన్ తగ్గడంతో పాటు మీథేన్ వాయువు స్థాయిలు గణనీయంగా పెరుగుతాయి. ఇలాంటి పరిస్థితుల్లో మానవులతో సహా సంక్లిష్టమైన ఏరోబిక్ (ఆక్సిజన్‌పై ఆధారపడే) జీవులు మనుగడ సాగించడం అసాధ్యమని శాస్త్రవేత్తలు తెలిపారు. గతంలో కొన్ని శాస్త్రీయ నమూనాలు, భూమిపై జీవరాశి మరో రెండు బిలియన్ సంవత్సరాల వరకు మనుగడ సాగిస్తుందని అంచనా వేశాయి. అయితే, ఈ నూతన అధ్యయనం ఆక్సిజన్ ఉత్పత్తి అంతమయ్యే సమయాన్ని మరింత ముందుకు తెచ్చింది. భూమిపై జీవరాశి అంతిమ వినాశం గురించి తెలిసినప్పటికీ, ఆక్సిజన్ క్షీణత ఎప్పుడు, ఎలా జరుగుతుందనే కచ్చితమైన వివరాలు ఇప్పటివరకు అస్పష్టంగానే ఉన్నాయని కజుమి ఒజాకి నొక్కిచెప్పారు. ఈ తాజా పరిశోధన, అధునాతన సూపర్ కంప్యూటర్ సిమ్యులేషన్ల ద్వారా స్పష్టమైన అవగాహన కల్పిస్తోందని ఆయన వివరించారు.

# విజయవాడ, విశాఖ మెట్రోలకు లైన్ క్లియర్

**అమరావతి మే 14 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**
విజయవాడ, విశాఖ మెట్రో రైల్ ప్రాజెక్టులకు రుణాలు ఇచ్చేందుకు విదేశీ బ్యాంకులు ముందుకు వస్తున్నాయి. బుధవారం పలు విదేశీ బ్యాంకుల ప్రతినిధులతో ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ ఎండీ రామకృష్ణారెడ్డి సమావేశమయ్యారు. ఈ సమావేశానికి కేఎఫ్?డబ్ల్యూ, ఏఎఫ్?డీ, ఏడీబీ, ఎన్?డీబీచ, ఏఐఐబీ, జైకా, ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు హాజరయ్యారు. విజయవాడలో ప్రతిపాదిత మెట్రో కారిడార్లను ఆయా బ్యాంకుల ప్రతినిధులు పరిశీలించారు.

### తక్కువ వడ్డీకి ఇచ్చే వారితో సంప్రదింపులు

విజయవాడ, విశాఖపట్నం మెట్రో ప్రాజెక్టలకు అయ్యే వ్యయంలో రూ.12వేల కోట్లు రుణం అవసరం అవుతుందని అంచనా వేస్తున్నారు. విశాఖ మెట్రోకు రూ.6100 కోట్లు, విజయవాడ మెట్రోకు రూ.5900 కోట్లు రుణం సమీకరించాలని నిర్ణయించారు. తక్కువ వడ్డీకి రుణాల ఇచ్చా బ్యాంకులతో మెట్రో కార్పొరేషన్?ఎండీ సంప్రదింపులు జరుపుతున్నారు. త్వరలో ఆయా బ్యాంకులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతోకూడా చర్చిస్తాయి. రెండు నగరాల్లో మెట్రో ప్రాజెక్టులను వేగంగా ముందుకు వెళ్లేందుకు ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ ప్రయత్నాలు చేస్తోంది.

### విశాఖ మెట్రోకు సంబంధించి..

విశాఖ మెట్రోకు సంబంధించి గత నెల ఆరో తేదీన ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ ప్రీ బిడ్? నిర్వహించింది. ఈ సమావేశానికి హాజరైన మొత్తం 28 దేశీయ, విదేశీ కన్సల్టెన్సీల ప్రతినిధులు హాజరయ్యారు. వచ్చే మూడేళ్లలో విశాఖ మెట్రో రైల్ ప్రాజెక్టు పూర్తి చేస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. ఇందులో భాగంగా వేగంగా అడుగులు వేస్తోంది. టెండర్ల ప్రక్రియ ఖరారు కాగానే ఈ ప్రాజెక్టుకు అవసరమైన నిధుల్ని కేంద్రం నుంచి తీసుకు రావాలని భావిస్తోంది.

### విజయవాడ మెట్రోకు..

విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టు మొదటి కారిడార్‌లో 26 కిలోమీటర్లు మేర మెట్రో నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించారు. ఇది పీఎన్‌బీఎస్ నుంచి గన్నవరం వరకు ఉంటుంది. గత మార్చిలో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్?లాల్?ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలిశారు. విజయవాడ, విశాఖ మెట్రో ప్రాజెక్టులకు 100శాతం నిధులు అందించాలని ఆయన కోరారు. క్షేత్రస్థాయిలోనూ కేంద్రం ఇచ్చిన నిధులతో కాంప్రహెన్సివ్ మొబిలిటీ ప్లాన్ (సీఎంపీ) తయారు చేస్తున్నారు. సిస్ట్ర ఎంవీఏ సంస్థ సంస్థతో విశాఖలో రూ.84.47 లక్షలతో, విజయవాడలో రూ.81.68 లక్షలతో ప్లాన్ రూపొందిస్తున్నారు. మూడేళ్లలో మెట్రో ప్రాజెక్టులను పూర్తి చేయాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం ఉంది.

# శత్రు డ్రోన్లకు చెక్!

తెలిపారు. మొత్తం మూడు దశల్లో ట్రయల్స్ నిర్వహించగా, అన్నింటిలోనూ 'భార్గవాస్త్ర' తన లక్ష్యాలను కచ్చితంగా ఛేదించినట్లు వెల్లడించారు. మొదటి రెండు పరీక్షల్లో ఒక్కో మైక్రో రాకెట్‌ను ప్రయోగించగా, మూడో విడతలో రెండు రాకెట్లను కేవలం రెండు సెకన్ల వ్యవధిలో ప్రయోగించి, డ్రోన్ల సమూహాన్ని విజయవంతంగా నిర్వీర్యం చేశారు.

### 2.4 కిలోమీటర్ల దూరం నుంచే శత్రు డ్రోన్లను గుర్తించే భార్గవాస్త్ర

మారుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో పాటు, డ్రోన్ల ద్వారా ఎదురవుతున్న భద్రతా సవాళ్లను దృష్టిలో ఉంచుకుని ఈ వ్యవస్థను రూపొందించారు. 'భార్గవాస్త్ర' వ్యవస్థ శత్రు డ్రోన్లను సుమారు 2.5 కిలోమీటర్ల దూరం నుంచే గుర్తించి, మైక్రో రాకెట్ల సాయంతో వాటిని కూల్చివేయగలదు. దీనిలోని శక్తివంతమైన రాడార్ వ్యవస్థ 6 నుంచి 10 కిలోమీటర్ల పరిధిలోని గగనతల ముప్పులను పసిగట్టగలదు. ఈ వ్యవస్థలో రెండు అంచెల రక్షణ ఉంటుంది. మొదటి అంచెలో అన్‌గైడెడ్ మైక్రో రాకెట్లు ఉంటాయి. ఇవి 20 మీటర్ల పరిధిలోని డ్రోన్ల గుంపును నాశనం చేస్తాయి. రెండో అంచెలో ఉండే గైడెడ్ మైక్రో క్షిపణులు నిర్దేశిత లక్ష్యాలను అత్యంత కచ్చితత్వంతో ఛేదిస్తాయి. తక్కువ ఖర్చుతో, పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన 'భార్గవాస్త్ర' సముద్ర మట్టానికి 5000 మీటర్ల ఎత్తులోని పర్వత ప్రాంతాలు, కొండల ప్రదేశాల్లో కూడా సమర్థవంతంగా పనిచేస్తుందని కంపెనీ వెల్లడించింది. ఆత్మనిర్భర్ కార్యక్రమంలో దీన్ని కీలక పరిణామంగా భావిస్తున్నారు.

# సింధూ జలాలపై కాళ్ల బేరానికి పాకిస్థాన్!

లేదని భారత్ పదేపదే తేల్చి చెప్పడంతో పాకిస్థాన్ తానే వెనక్కి తగ్గింది. ఈ మేరకు భారత ప్రభుత్వానికి లేఖ రాసింది. సింధూ నదీ జలాలను భారత్ నిలిపివేస్తే తమ దేశంలో తీవ్రమైన దుర్భిక్ష పరిస్థితులు తలెత్తుతాయని ఆందోళన వ్యక్తం చేస్తూ పాకిస్థాన్ జలవనరుల మంత్రిత్వ శాఖ, భారత జలశక్తి మంత్రిత్వ శాఖకు ఒక లేఖ రాసినట్లు సమాచారం. ఈ సున్నితమైన అంశంపై చర్చలు జరిపేందుకు పాకిస్థాన్ సిద్ధంగా ఉందని ఆ లేఖలో పేర్కొంది. నిబంధనల ప్రకారం, ఈ లేఖను భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు పంపినట్లు తెలుస్తోంది. అయితే, ఈ విషయంలో భారత్ తన వైఖరిని ఇదివరకే స్పష్టం చేసింది. "రక్తం, నీరు రెండూ ఏకకాలంలో ప్రవహించలేవు" అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గతంలోనే తేల్చిచెప్పారు. పాకిస్థాన్‌తో చర్చలు జరిగితే అవి కేవలం ఉగ్రవాదం నిర్మూలన, పీవోకేకు సంబంధించిన అంశాలపైనే ఉంటాయని స్పష్టం చేశారు. సింధూ జలాల ఒప్పందం విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని భారత ప్రభుత్వం పలుమార్లు స్పష్టం చేసింది.

# హైటెక్‌ను ఫాలోకావాలి

తెచ్చామని గుర్తు చేశారు. లైవ్ స్టాక్‌పై 42 లక్షలు మంది ఆధారపడ్డారని, 13.5 శాతం జీఎస్టీ కాంట్రిబ్యూషన్ లైవ్ స్టాక్ ద్వారా వస్తోందని వివరించారు. "నేను నిత్య విద్యార్థిని. అనునిత్యం కొత్త విషయాలు నేర్చుకుంటూనే ఉంటాను." అని సీఎం చంద్రబాబు అన్నారు. రైతులకు ఉపయోగపడేలా అప్లికేషన్స్ తయారు చేస్తున్న స్టార్టప్‌లను ప్రోత్సహిస్తున్నాం అన్నారు. రైతులకు ఉపయోగపడేలా వాట్సాప్‌లోనే అన్ని సేవలు అందించేలా అప్లికేషన్ తయారు చేయాలని సూచించారు.

### మారిటైం ప్రాజెక్టులపై ప్రత్యేక శ్రద్ధ పెడతాం ..

ఏపీలో 1000 కిలోమీటర్లకు పైగా ఉన్న సముద్ర తీరాన్ని పూర్తి స్థాయిలో ఉపయోగించుకొని మారిటైం ప్రాజెక్టులు నెలకొల్పుతామని సీఎం చంద్రబాబు తెలిపారు. దుగరాజపట్నంలో నౌకా నిర్మాణం, మరమ్మతుల క్లస్టర్, గ్రీన్‌ఫీల్డ్ పోర్ట్‌తో కలిపి అభివృద్ధి చేసేందుకు విభజన హామీలో భాగంగా కేంద్రం అంగీకరించిందని, అందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. అభివృద్ధిని ప్రస్తావిస్తూ, గతంలో ఎక్కడ చూసినా రహదారులు గుంతలతో కనిపించేవన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో రోడ్లను చక్కగా నిర్మించామని తెలిపారు. ఇప్పుడు ఎక్కడ చూసినా జాతీయ రహదారుల అభివృద్ధి జరుగుతోందన్నారు.

### సంపద సృష్టించాలి.. ప్రజలకు అందించాలి.

పేదరికం లేని సమాజమే లక్ష్యంగా పెట్టుకున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. రైతుల ఆదాయం రెట్టింపు చేసే విధానాలకు పెద్దపీట వేస్తున్నామని వివరించారు.. ప్రతి ఒక్కరూ సాంకేతికతలో సమర్థత పెంచుకోవాలని సూచించారు.. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా భారతీయులు ఉన్నారు.. అందులో తెలుగువాళ్లే అధికమని గుర్తు చేశారు.. మనం బాగుంటేనే చాలదని.. మనతో పాటు సమాజం కూడా బాగుండాలని, అందుకు సంపాదనలో కొంతైన తిరిగి సమాజానికి ఇవ్వాలని పిలుపునిచ్చారు.

# నూతన సీజేఐగా జస్టిస్ బీఆర్ గవాయ్...

సుప్రీంకోర్టు 52వ చీఫ్ జస్టిస్ గా బాధ్యతలు చేపట్టారు. జస్టిస్ గవాయ్ ఈ పదవిని అలంకరించిన తొలి బౌద్ధ మతస్థుడు కావడం, అలాగే షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) నుంచి ఈ స్థాయికి చేరిన రెండో వ్యక్తి కావడం విశేషం. నిబంధనల ప్రకారం, రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఒక అధికారిక కార్యక్రమంలో రాష్ట్రపతి, జస్టిస్ గవాయ్‌తో భారత ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణం చేయించారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీ కేంద్ర మంత్రులు, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, ఇతర న్యాయ ప్రముఖులు, ఉన్నతాధికారులు మరియు జస్టిస్ గవాయ్ కుటుంబ సభ్యులు హాజరైనట్లు సమాచారం. ఈ సందర్భంగా నూతన సీజేఐ బీఆర్ గవాయ్ కి ప్రధాని నరేంద్ర మోదీ సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలియజేశారు. "భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యాను. ఆయన పదవీకాలం అత్యంత విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నాను" అని ప్రధాని మోదీ తన సందేశంలో పేర్కొన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో భిన్న వాతావరణ పరిస్థితులు

నిర్వహణ సంస్థ ఎమ్‌డి రోణంకి కూర్మనాథ్ తెలిపారు. వాతావరణ మార్పుల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ నెల 14న అల్లూరి సీతారామరాజు, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, వైఎస్ఆర్, శ్రీసత్యసాయి, అన్నమయ్య జిల్లాల్లో పలుచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, అంబేద్కర్ కోనసీమ, పల్నాడు, గుంటూరు, ఎన్‌టిఆర్ జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందన్నారు.

# పండుగ వాతావరణంలో తెదేపా మహానాడు

ఉన్నా మహానాడును నిర్వహించాం. గత ప్రభుత్వంలో మహానాడుకు అడుగడుగునా ఇబ్బందులు పెట్టారు. అయినా ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి విజయవంతం చేశారు. పార్టీ ఆవిర్భావం తర్వాత చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా తిరుగులేని మెజార్టీ సాధించాం. మహానాడుకు వచ్చే కార్యకర్తలకు వసతి, రవాణాకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి" అని నేతలకు దిశానిర్దేశం చేశారు.

### మే 29న బహిరంగ సభ

మూడు రోజుల పాటు జరిగే ఈ మహానాడులో.. మొదటి రోజు తెదేపా విధి విధానాలు, సిద్ధాంతాలు, కార్యాచరణపై చర్చించనున్నారు. రెండో రోజు రాష్ట్రం కోసం కూటమి ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై రూపొందించిన తీర్మానాలు చేయనున్నారు. మూడో రోజు బహిరంగ సభ నిర్వహించనున్నారు. పార్లమెంట్ మహానాడు, నియోజకవర్గ మహానాడు నిర్వహణపైనా ఈ సమావేశంలో చర్చించారు.

ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు అనగాని సత్యప్రసాద్, నిమ్మల రామానాయుడు, సవిత, పి.నారాయణ, గొట్టిపాటి రవికుమార్, డాక్టర్ డోలా బాలవీరాంజనేయ స్వామితో పాటు సీనియర్ నేతలు బీద రవిచంద్ర యాదవ్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, దామచర్ల సత్య, రెడ్డప్పగారి శ్రీనివాస రెడ్డి, వీరంకి వెంకట గురుమూర్తి, మంతెన రామరాజు, సి.భూపేష్ రెడ్డి, ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ, ఆర్.మాధవి రెడ్డి, జీవీ ఆంజనేయులు, మంతెన సత్యనారాయణ రాజు, చింతకాయల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి ఐఐటి విస్తరణ

నిర్ణయం తీసుకున్నారు.. అంతే కాకుండా ఉత్తర ప్రదేశ్ లో బేవర్ లో ఆరో సెమీ కండక్టర్ యూనిట్ నిర్మాణానికి నిధులు కేటాయించింది.. దీని వల్ల ప్రత్యక్షంగా రెండు వేల మందికి ఉపాధి లభిస్తున్నదని తెలిపింది.అలాగే డిస్ ప్లే చిప్స్ బెంగుళూరు , నోయిడాలలో ఏర్పాటుకు కేబినేట్ ఆమోద ముద్ర వేసింది. దీని కోసం నాలుగు వేల కోట్లు కేటాయించింది.. వాటి ద్వారా ప్రతి నెల 3.6 కోట్లు చిప్స్ ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు.

# భారత బీఎస్ఎఫ్ జవాన్‌ను అప్పగించిన పాక్..!

**పాకిస్థాన్ : పాక్ రేంజర్లు గత నెల ఫిరోజ్‌పూర్ వద్ద అదుపులోకి తీసుకొన్న బీఎస్ఎఫ్ జవాన్ పూర్ణమ్ సాహూను ఎట్టకేలకు విడుదల చేశారు. అతడిని నేటి ఉదయం పంజాబ్‌లోని అటారీ సరిహద్దు వద్ద మన దళాలకు అప్పగించారని ఆంగ్ల వార్తా సంస్థ పీటీఐ పేర్కొంది. దీనిని బీఎస్ఎఫ్ అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది.**



బీఎస్ఎఫ్ 182వ బెటాలియన్ జవాను అయిన పూర్ణమ్.. పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్ సెక్టార్‌లో విధులు నిర్వర్తిస్తున్నారు. ఏప్రిల్ 23న సరిహద్దు వద్ద కొంతమంది రైతులకు రక్షణగా గస్తీ కాస్తుండగా ఆయన కాస్త అస్వస్థతకు గురయ్యారు. సమీపంలో ఓ చెట్టు కనబడటంతో దానికింద విశ్రాంతి తీసుకున్నారు. అయితే, అది పాక్ భూభాగం అన్న విషయాన్ని గుర్తించలేకపోయారు. సరిహద్దు దాటి రావడంతో పాకిస్థాన్ రేంజర్స్ ఆయనను కస్టడీలోకి తీసుకున్నారు. జవాను విడుదల కోసం రెండు దేశాల భద్రతా దళాలు చర్చలు జరిపాయి. మరోవైపు పూర్ణమ్ కుటుంబసభ్యులు తీవ్రంగా ఆందోళన చెందారు. గర్భిణి అయిన ఆయన భార్య.. భర్త విడుదల కోసం కేంద్రాన్ని వేడుకున్నారు. కొన్నాళ్లపాటు భారత్ అధికారుల అభ్యర్థనలు పట్టించుకోకుండా పాక్ రేంజర్లు కాలయాపన చేశారు. పై అధికారుల నుంచి ఆదేశాలు రాలేదంటూ జాప్యం చేశారు.

ఈనెల మొదటివారంలో భారత దళాలు కూడా పాక్ రేంజర్‌ను అదుపులోకి తీసుకొన్నారు. రాజస్థాన్‌లోని శ్రీగంగానగర్ సమీపంలో ఉన్న భారత్-పాక్ సరిహద్దులోకి ఓ పాక్ రేంజర్ చొరబడ్డాడు. అనుమానాస్పదంగా తచ్చాడుతుండటంతో బీఎస్ఎఫ్ జవాన్లు అతడిని పట్టుకొన్నారు. దీంతో వారిపై కూడా ఒత్తిడి పెరిగింది. ఈ క్రమంలోనే పూర్ణమ్‌ను అప్పగించడం ప్రాధాన్యం సంతరించుకుంది.

# గాజాపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు.. 48మంది మృతి

**ఉత్తర గాజా : ఇజ్రాయెల్- హమాస్ ల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో పశ్చిమాసియా మళ్లీ రణరంగంగా మారింది. వరుస దాడులతో ఇజ్రాయెల్ గాజాపై విరుచుకుపడుతోంది. తాజాగా ఉత్తర గాజాలోని ఇళ్లపై మంగళవారం రాత్రి వైమానిక దాడులకు పాల్పడింది. ఈ భీకర దాడిలో 48 మంది పౌరులు మృతిచెందగా.. అందులో 22 మంది చిన్నారులు ఉన్నట్లు జబాలియాలోని ఆరోగ్యశాఖ అధికారులు వెల్లడించారు. పలు నివాస భవనాలు తీవ్రంగా ధ్వంసమయ్యాయన్నారు.**



అమెరికా మధ్యవర్తిత్వంతో ఇరువర్గాల మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం.. హమాస్ ఒక ఇజ్రాయెల్-అమెరికన్ బందీని విడుదల చేసిన అనంతరం ఈ దాడులు జరిగాయి. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సౌదీ అరేబియా పర్యటనలో ఉన్న సమయంలోనే గాజాపై ఇజ్రాయెల్ దాడులు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. మంగళవారం యుద్ధం గురించి ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు మాట్లాడుతూ.. గాజాలో తమ యుద్ధాన్ని ఆపడానికి ఎటువంటి మార్గం లేదని స్పష్టం చేయడంతో యుద్ధ విరమణపై ఆశలు సన్నగిల్లాయి. హూతీలు ఇటీవల ఇజ్రాయెల్‌పై దాడులకు పాల్పడడంపై నెతన్యాహు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. కచ్చితంగా హూతీలను ఎదురుదెబ్బ తీస్తామని.. గతంలో ఐడీఎఫ్ చేసిన దాడులను వారు గుర్తుపెట్టుకోవాలన్నారు. ఈసారి దాడులు మామూలుగా ఉండవని.. బాంబుల మోతలు హోరెత్తుతాయని హెచ్చరించారు.

హమాస్- ఇజ్రాయెల్ మధ్య రెండోసారి కాల్పుల విరమణ ఒప్పందం కుదరడంతో హమాస్ తన చెరలో ఉన్న బందీలను విడుదల చేస్తుండగా, ప్రతిగా తమ జైళ్లలో ఉన్న పాలస్తీనా పౌరులను ఇజ్రాయెల్ విడుదల చేస్తోంది. ఇప్పటివరకు హమాస్ తన తాజా ఒప్పందంలో భాగంగా మొత్తం 22 మంది ఇజ్రాయెల్ వాసులను విడుదల చేసింది. అయితే, బందీల విడుదల ఆలస్యంపై అమెరికా అధ్యక్షుడు హమాస్‌కు డెడ్‌లైన్ విధించారు. వారిని త్వరగా విడుదల చేయకపోతే కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు.

# ఉగ్రవాద కట్టడి పుస్తకాన్ని భారత్ పునర్ లిఖిస్తోంది: కేంద్ర మంత్రి

**పహల్గాం : పహల్గాం ఘటన అమాయక ప్రజలపై జరిగిన దాడి కాదని.. అది భారత్ మనస్సాక్షిపై జరిగిన దాడి అని కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు. పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలే లక్ష్యంగా భారత్ నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడంపై ఆయన హర్షం వ్యక్తంచేశారు. బుధవారం ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరోలో ఆయన ఈమేరకు మాట్లాడారు.**



'పహల్గాంలో జరిగిన ఊచకోత అమాయక ప్రజల జీవితాలపై జరిగిన దాడి మాత్రమే కాదు. అది భారతదేశ మనస్సాక్షిపై జరిగిన దాడి. దానికి ప్రతిస్పందనగా ఉగ్రవాద కట్టడి పుస్తకాన్ని తిరిగిరాయాలని భారత్ నిర్ణయిచుకుంది. ప్రధాని మోదీ (%ఛీఖీఠీవఅఽతీఖు వీశీఽఱ%) నాయకత్వంలో ఆపరేషన్ సిందూర్ చేపట్టాం. ఉగ్రవాదాన్ని సహించేది లేదనే గట్టి సందేశాన్ని పాకిస్థాన్‌కు ఇచ్చాం' అని వైష్ణవ్ పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆపరేషన్ సిందూర్‌లో మోదీ తీసుకున్న పలు

## పాక్ షెల్లింగ్‌కు విరుగుడుగా.. జమ్మూకశ్మీర్లో 9,500 బంకర్లు..!



**జమ్మూ : పాక్ సైన్యం షెల్లింగ్ నుంచి సరిహద్దు గ్రామాల వారిని కాపాడేందుకు దాదాపు 9,500 బంకర్లు ఏర్పాటుచేసినట్లు జమ్మూకశ్మీర్ చీఫ్ సెక్రటరీ అటల్ దుల్లూ వెల్లడించారు. ఆయన నిన్న రాజౌరీలోని సరిహద్దు ప్రాంతాలను సందర్శించి.. పాక్ శతఘ్ని గుండ్ల దాడులకు గురైన ప్రాంతాలను పరిశీలించారు. సరిహద్దు వాసులను రక్షించేందుకు మరిన్ని బంకర్లు ఏర్పాటుచేస్తామన్నారు.**

'పాక్ దళాలు సరిహద్దుల్లోని ప్రజలను లక్ష్యంగా చేసుకొని దాడులు చేయడాన్ని మీరు చూశారు. చాలామంది వీటిల్లో గాయపడ్డారు. కొందరు ప్రాణాలు కూడా కోల్పోయారు. చాలావరకు పశువులు చనిపోవడంతో పాటు.. ఇళ్లు కూడా దెబ్బతిన్నాయి' అని దుల్లూ పేర్కొన్నారు.

ఆపరేషన్ సిందూర్ తర్వాత పాక్ దళాలు సరిహద్దుల వెంట విచక్షణారహితంగా దాడులు నిర్వహించడం మొదలుపెట్టాయి. ఈ దాడుల్లో పలు ప్రార్థనా మందిరాలు కూడా దెబ్బతిన్నాయి. ముఖ్యంగా కుప్వారా, ఉరి, పూంఛ్‌ల్లో పాక్ షెల్లింగ్ తీవ్రస్థాయిలో జరిగింది.

స్థానిక అధికారులు ప్రజలకు సహాయ కార్యక్రమాల ఏర్పాట్లతో తలమునకలైనట్లు దుల్లూ పేర్కొన్నారు. పరిస్థితిని వేగంగా అంచనా వేసి.. తొందరగా సాయం చేసేందుకు ప్రయత్నిస్తామన్నారు. ప్రస్తుతం సరిహద్దు వెంట 9,500 బంకర్లు ఉన్నాయని.. కానీ మరిన్ని బంకర్ల కోసం డిమాండ్లు వస్తున్నట్లు పేర్కొన్నారు. ఈనేపథ్యంలో మరిన్ని నిర్మించేందుకు చర్యలు చేపడతామన్నారు. అంతకుముందే రాజౌరీలోని పలు గ్రామాల్లో పేలకుండా ఉన్న బాంబులు, శతఘ్ని గుండ్లను భారత సైన్యం నియంత్రణ విధానంలో ధ్వంసం చేసింది.

జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా టంగ్దార్లోని షెల్లింగ్ ప్రభావిత ప్రాంతాలను, అక్కడి కమ్యూనిటీ బంకర్లను సందర్శించారు. నష్టం తీరును అంచనా వేసి ప్రభుత్వం పరిహారం అందజేస్తుందని పేర్కొన్నారు. భారత్-పాక్ సైనిక ఘర్షణ తర్వాత తిరిగి సాధారణ పరిస్థితులు నెలకొంటున్నాయి. మూతబడిన విద్యాసంస్థలు, మార్కెట్లు పునఃప్రారంభమవుతున్నాయి. శ్రీనగర్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి మంగళవారం సాయంత్రం విమాన సర్వీసులు మొదలయ్యాయి. కుప్వారా, బారాముల్లా మినహా అన్ని ప్రాంతాల్లో విద్యాసంస్థలు మంగళవారం యథావిధిగా పనిచేశాయి. కశ్మీర్ విశ్వవిద్యాలయం బుధవారం నుంచి తరగతులు నిర్వహించనుంది.

## పేర్లు మార్చినంత మాత్రాన వాస్తవాలు మారవు..

### చైనాపై మండిపడిన భారత్



**అరుణాచల్‌ప్రదేశ్ : అరుణాచల్‌ప్రదేశ్ లోని పలు ప్రాంతాల పేర్లను మార్చడానికి చైనా చేస్తున్న ప్రయత్నాలపై భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసింది. ఈ అంశంపై కేంద్ర విదేశాంగ శాఖ స్పందించింది. చైనా వక్రబుద్ధిపై మండిపడింది. ఆ ప్రయత్నాలను తిరస్కరిస్తున్నట్లు పేర్కొంది.**

"భారత్‌లోని అరుణాచల్‌ప్రదేశ్ రాష్ట్రంలోని పలు ప్రదేశాలకు పేర్లు పెట్టడానికి చైనా వ్యర్థ, విఫల ప్రయత్నాలు చేస్తున్నట్లు మేం గమనించాం. ఇది మా వైఖరికి విరుద్ధం" అని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ స్పష్టం చేశారు. అలాంటి ప్రయత్నాలను తాము నిర్ద్వందంగా తిరస్కరిస్తామని ఆయన తెలిపారు. "అరుణాచల్‌ప్రదేశ్ భారత్‌లో అంతర్భాగమని.. అది విడదీయరాని భాగమని.. పేర్లు మార్చినంత మాత్రాన ఈ వాస్తవాన్ని మార్చలేరని" రణ్‌ధీర్‌జైస్వాల్ మండిపడ్డారు.

అరుణాచల్ ప్రదేశ్‌పై చైనా చేస్తున్న వాదనలకు భారత్ ఎప్పటికప్పుడు గట్టి సమాధానమిస్తోంది. గత ఏడాది అరుణాచల్‌ప్రదేశ్‌లోని 30 ప్రాంతాలకు చైనీస్, టిబెటెన్ పేర్లను పెట్టింది. అరుణాచల్‌పై ఇలాంటి చైనా కుట్రలను భారత్ పదే పదే ఎండగడుతోంది.

బీజింగ్ గతంలో వాస్తవాధీన రేఖ వెంబడి ఉన్న అరుణాచల్ ప్రదేశ్‌లోని పేర్లను మార్చేందుకు ప్రయత్నిస్తూ నాలుగు జాబితాలను విడుదల చేసింది. 2017లో ఆరు ప్రదేశాలకు పేర్లు మార్చుతూ ఓ జాబితా విడుదల చేసింది. ఆ తర్వాత 2021లో 15 ప్రాంతాలకు, 2023లో 11 ప్రాంతాలకు, 2024లో మరో 30 ప్రాంతాలకు పేర్లను మార్చుతూ చైనా జాబితాను విడుదల చేసింది. ఇలాంటి ప్రయత్నాలను భారత్ ఎప్పటికప్పుడు తిప్పికొడుతోంది.

# చేయూత ప్లాటినం సభ్యునిగా డాక్టర్ రాయుడు



**కాకినాడ మే 14 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

చేయూత స్వచ్ఛంద సేవ సంస్థ లో అత్యంత కీలక సభ్యులలో ఒకరైన శ్రీ లాస్య హాస్పిటల్ అధినేత రోటరీ గోల్డెన్ జూబ్లీ పూర్వపు కోశాధికారి డాక్టర్ త్రిమూర్తురాయుడుకు ప్లాటినం సభ్యత్వం ను సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ ఎం రవికుమార్ బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ చేయూత సంస్థ ప్రారంభించినప్పుడు నుండి అభివృద్ధిలో కీలకంగా వ్యవహరిస్తూ అనేక సూచనలను అందిస్తూ మమ్మల్ని ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. చేయూతలో ఆశ్రయం పొందుతున్న విద్యార్థులకు ఆరోగ్యపరంగా ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించడమే కాక వారికి అవసరమైన వేలాది రూపాయలు విలువచేసే మందులను కూడా ఉచితంగా డాక్టర్ రాయుడు అందజేసి ఆరోగ్యవంతులుగా చేస్తున్నారని వివరించారు. పండుగ సమయాల్లో ఆ పిల్లలకు స్వీట్స్ తో పాటు దీపావళి సామాన్లు కూడా అందించడమే కాక తన కుమారునితో కలసి వారితో పండుగ జరుపుకోవడం డాక్టర్ రాయుడు లోని ప్రత్యేకత. ప్రతినెల క్రమం తప్పకుండా విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలను నిర్వహించడం దైనందిన కార్యక్రమాలలో ఒకటిగా ఆయన నిర్దేశించుకున్నారు. ఎంత పని ఒత్తిడి ఉన్నప్పటికీ చేయూత విద్యార్థుల పట్ల ప్రేమానురాగాలు కనపరచడంలో డాక్టర్ రాయుడు ఏనాడు అశ్రద్ధ వహించకపోవడం గొప్ప విషయం. చర్మ సంబంధ వ్యాధుల పట్ల చేయూత విద్యార్థులకు అత్యాధునిక వైద్య సేవలను అందిస్తూ వారి విద్య జీవితానికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడడంలో డాక్టర్ రాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం అభినందనీయం. విద్యార్థులను అక్కున చేర్చుకోవడమే కాక వారి విద్యకు అవసరమైన సహకారం కూడా అందిస్తూ విద్యావంతుల చేసే ప్రక్రియకి చేయూతనివ్వడం ఆయనలోనే సేవా భావానికి నిదర్శనం .ప్రతినెల చేయూత అందిస్తున్న పౌష్టిక ఆహార పంపిణీ కార్యక్రమంలో కూడా తనవంతు భాగస్వామ్యాన్ని అందించి దీర్ఘకాలిక వ్యాధిని అనుభవిస్తున్న పిల్లలకు మరియు పేరెంట్స్ కు డాక్టర్ రాయుడు అండగా నిలబడ్డాం ఆ కుటుంబాలలో ఆనందాన్ని కలిగించే విషయం అన్నారు. కార్యక్రమంలో చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యదర్శి అలీమ్, ఆర్థిక కార్యదర్శి చింతా నారాయణ మూర్తి, కృష్ణా రెడ్డి , స్వామి, శివ తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ ఎఫ్ఎం నిర్వహణలో ఆహా ఆవకాయ పోటీలు

**-పదార్థాలు సమకూర్చిన 'త్రీ మ్యాంగో', 'సుఫాలా ఆయిల్'**



**రాజమహేంద్రవరం, మే 14(తెలుగురాష్ట్రం ప్రతినిధి) :**

స్థానిక తిలక్ రోడ్‌లోని డి వన్ కన్వెన్షన్ సెంటర్లో 'త్రీ మ్యాంగో', 'సుఫాలా ఆయిల్' ఆధ్వర్యంలో రెడ్ ఎఫ్ఎం టీం "ఆహా అవకాయ!" కార్యక్రమం మంగళవారం సాయంత్రం ఘనంగా నిర్వహించింది. ఆహా అవకాయ పచ్చడి పోటీల్లో మొత్తం 130 మంది మహిళలు పాల్గొన్నారు. అలాగే 150 మంది తమ మద్దతుతో మొత్తం 280 మంది భాగస్వాములతో ఈ కార్యక్రమం ఆద్యంతం ఆహ్లాదకర వాతావరణంలో సాగింది. మామిడికాయలు, త్రీ మ్యాంగో మసాలా ప్యాకెట్లు, సుఫాలా ఆయిల్ వంటి అన్ని అవసరమైన పదార్థాలు నిర్వాహకులు ఉచితంగా అందించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన మహిళలు తమ తమ ప్రత్యేక శైలిలో అవకాయ తయారుచేసి, ప్రదర్శించి అందరి ప్రశంసలు అందుకున్నారు. రెడ్ ఎఫ్ఎం మేనేజర్ కె శ్రీనివాస నిహార్, పి వంశీకృష్ణ, ప్రొడ్యూసర్ లక్ష్మి ఆధ్వర్యాన మీడియా టీం ఈ ఈవెంట్‌ను అద్భుతంగా నిర్వహించగా, పాల్గొన్న ప్రతి ఒక్కరికి గుర్తుగా ప్రత్యేక గిఫ్ట్ హ్యాంపర్లు అందించారు. ఈ కార్యక్రమం మహిళలలో సాంప్రదాయ వంటలపై ఆసక్తిని, ప్రేమను పెంపొందించడంలో కీలకమైన వేడుకగా నిలిచింది.

# ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలి బడేటి చంటి



**ఏలూరు, మే 14, (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

అన్నివర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం సుస్థిరపాలనకు నాంది పలికిందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కార యజ్ఞం నిర్విరామంగా కొనసాగుతోంది. ఇదేక్రమంలో బుధవారం నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు తమ వినతులందించేందుకు ఏలూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. తనను కలిసేందుకు వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే బడేటి చంటి వారి సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకున్నారు. నేనున్నానంటూ వారికి భరోసా కల్పించారు. అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. ఆయా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ప్రజాసంక్షేమమే కూటమి ప్రభుత్వ ఏకైక లక్ష్యమని చెప్పారు. దీంతోపాటూ అనేక ప్రజా సమస్యలను తెలుసుకోవడంతో పాటూ వాటన్నింటి పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. రానున్న కాలంలో ప్రజా సమస్యలన్నింటికీ పరిష్కారమార్గాలు చూపనున్నట్లు ఆయన భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులకు ఉపయోగించే కంపెక్టర్ ను ప్రారంభించిన ఏలూరు నగర మేయర్ నూర్జహాన్ పెదబాబు



**ఏలూరు, మే 14,(తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ కు చెందిన 15 వ ఆర్థిక సంఘం నిధులు 46 లక్షల రూపాయలతో నూతనంగా కొనుగోలు చేసిన మీడియం సైజ్ కంపెక్టర్ మేయర్ నూర్జహాన్ పెదబాబు జండా ఊపి ప్రారంభించారు. బుధవారం ఉదయం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో నూతనంగా కొనుగోలు చేసిన కంపెక్టర్ మేయర్ నూర్జహాన్ పెదబాబు ప్రారంభించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూశాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య ఆదేశాలతో ఏలూరు నగరపాలక సంస్థ పరిధిలో పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. పారిశుద్ధ్య పనులు మెరుగుపరిచే చర్యల్లో భాగంగా సర్కిల్స్ వారీగా అవసరమైన పనిముట్లను గుర్తించి వాటిని కార్పొరేషన్ సంబంధించిన వివిధ రకాల నిధులతో కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా మున్సిపల్ కార్పొరేషన్ కి చెందిన 15వ ఆర్థిక సంఘం నిధులు 46 లక్షల రూపాయలతో మీడియం సైజ్ కంపెక్టర్ కొనుగోలు చేసి ఈరోజు ప్రారంభించడం జరిగిందన్నారు. నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న 50 డివిజన్ల లో 16 సర్కిల్స్ లో ఉన్న చెత్తను డంపింగ్ యార్డ్ కి తరలించడానికి 17 ట్రాక్టర్లు,8 కంపెక్టర్లు ఉపయోగిస్తున్నామన్నారు.అంతేకాకుండా డోర్ కలెక్షన్ కు సంబంధించి సరిపడాసిబ్బంది.వారికి సరిపడా పుష్ కార్ట్స్,డస్ట్ బిన్స్,డంపర్ బాక్సులు ఉన్నాయని మేయర్ నూర్జహాన్ పెదబాబు అన్నారు.శానిటేషన్ విషయంలో ప్రజల నుండి పూర్తి సహకారం ఉండాలని డోర్ కలెక్షన్ కు వచ్చిన శానిటేషన్ సిబ్బందికి తడి చెత్త,పొడి చెత్త వేరువేరుగా అందించాలని మేయర్ నగర ప్రజలను కోరారు. రోడ్లమీద,డ్రైనేజీల్లో చెత్త వేయకూడదని. ప్రజల నుండి ఇటువంటి సహకారం ఉన్నప్పుడు శానిటేషన్ను పూర్తిగా మెరుగుపరచుకోవడం జరుగుతుందని మెయిన్ నూర్జహాన్ పెదబాబు అన్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ ఏ.భాను ప్రతాప్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చాక చెత్త పన్ను వసూలు చేయడం మానేశామన్నారు.అయితే అప్పుడు ఉపయోగించిన క్లాప్ వాహనాలు కారణంగా నెలకు 40 లక్షల రూపాయలు అధికంగా మున్సిపల్ కార్పొరేషన్ కు భారమవుతుందన్నారు. అందువలన క్లాప్ వెహికల్స్ ఆపేసామన్నారు.వాటి స్థానంలోమున్సిపల్ కార్పొరేషన్ కి సంబంధించిన ఆర్థిక సంఘం నిధులతో 15 కొత్త ట్రాక్టర్లు కొనుగోలు చేస్తున్నామన్నారు.ప్రతిరోజు నగర్ కార్పొరేషన్కు వచ్చే 103 టన్నుల చెత్తను మనకు ఉన్న కంపెక్టర్ల ద్వారా డంపింగ్ యార్డ్కు రెండు ట్రిప్పులు తరలించడం జరుగుతుందన్నారు. అయితే డంపింగ్ యార్డ్ లో గతంలో 50 వేల మెట్రిక్ టన్నుల చెత్త పేరుకుపోవడం కారణంగా 36 ఎకరాల డంపింగ్ యార్డ్ పూర్తిగా నిండిపోయింది అన్నారు.శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు సహకారంతో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభితో మాట్లాడి ప్రైవేట్ ఏజెన్సీ ద్వారా ఆచెత్తను అక్టోబర్ 2 వ తేదీ నాటికి క్లియర్ చేయడానికి చర్యలు తీసుకుంటున్నామనీ కమిషనర్ అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జి.చంద్రయ్య,డిప్యూటీ కమిషనర్ శివారెడ్డి,ఎం ఈ సురేంద్రబాబు,డిఈ రజాక్,ఏఈ సాయి, సూపరింటెండెంట్ శీరాజుద్దీన్,డిప్యూటీ మేయర్ వందనాల దుర్గ భవాని శ్రీనివాస్,కార్పొరేటర్ సబ్బన శ్రీనివాసరావు,పలువురు శానిటరీ ఇన్స్పెక్టర్లు,మేస్త్రీలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఏలూరులో ప్రత్యేక ఉద్యోగ మేళా.

**ఏలూరు,మే,14:(తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఏలూరు జిల్లాలోని ఉపాధి మరియు శిక్షణ శాఖ ఆధ్వర్యంలో, నేషనల్ కెరీర్ సర్వీస్ సంయుక్త భాగస్వామ్యంతో 2025 మే 17వ తేదీ ఉదయం 10:30 గంటలకు జిల్లా ఉపాధి కార్యాలయం, ఏలూరులో ప్రత్యేక ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి సి. మధుభూషణ్ రావు బుధవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో సుస్వదీప్ అగ్రో సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు ముత్తూట్ ఫైనాన్స్ వంటి ప్రముఖ కంపెనీలు పాల్గొంటాయన్నారు. సుస్వదీప్ అగ్రో సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ %-% సుస్వదీప్ సంస్థ ద్వారా ఏలూరు, భీమవరం, గుడివాడ, తణుకు, జంగారెడ్డిగూడెం, విజయవాడ మరియు గుంటూరు వంటి ప్రాంతాల్లో వివిధ ఉద్యోగాలు లభించనున్నాయని, అందులో కంప్యూటర్ ఆపరేటర్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ (ఏదైనా డిగ్రీ), డెలివరీ బాయ్స్, మెర్చండైజర్లు మరియు హెల్పర్లు వంటి పోస్టులు ఉన్నాయి. జీతం రూ.10,000 నుండి రూ.16,500 వరకు ఇన్సెంటివ్లతో లభించనుందన్నారు. ముత్తూట్ ఫైనాన్స్ ముత్తూట్ ఫైనాన్స్ సంస్థలో సేల్స్ మేనేజర్ ,బ్రాంచ్ ఇంటర్న్షిప్ ఎగ్జిక్యూటివ్ (2020-25 గ్రాడ్యుయేట్లు), కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్ (కేవలం మహిళలకే) వంటి అవకాశాలు ఉన్నాయన్నారు. అభ్యర్థులకు సూచనలు:పాల్గొనదలచిన అభ్యర్థులు తప్పనిసరిగా ఫార్మల్ డ్రెస్ కోడ్లో, రిజ్యూమ్ మరియు సంబంధిత ధ్రువపత్రాలతో హాజరుకావాల్సి ఉంటుందన్నారు. ముందుగా లింక్ ద్వారా నమోదు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు వాట్సాప్ గ్రూప్లో చేరవచ్చు లేదా కు మెయిల్ చేయవచ్చని, ఇతర సమాచారం కోసం 8886882032 నంబరును సంప్రదించవచ్చున్నారు.

# గోదావరిలో విచ్చలవిడిగా అక్రమ చేపల వేట





**దేవీపట్నం, మే 14(తెలుగు రాష్ట్రం విలేఖరి):**

దేవీపట్నం మండలం గోదావరిలో విచ్చలవిడిగా నిషేధిత చేపల వేట జరుగుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారని, దేవీపట్నం మండలంలో అనధికారిక వ్యాపారాలు చేస్తూ సూత్రధారిగా వ్యవహరిస్తున్న కొవ్వూరు రామకృష్ణ పై తక్షణమే విచారణ నిర్వహించి చర్యలు తీసుకోవాలని నిర్వాసితులు గురించి అడుగుతే మేము రంపచోడవరం ఎమ్మెల్యే మరియు కొవ్వూరు ఎమ్మెల్యే తాలూకా అని చెప్పి అడిగినవారిని భయభ్రాంతులకు గురిచేస్తూ చేపల వేట ద్వారా ప్రతిరోజు లక్షలాది రూపాయలను దోచుకు తింటున్నారు. ఈ కొవ్వూరు రామకృష్ణతో పాటు ఇంకా కొంతమంది ఉన్న అనుచరులు పై కూడా చర్యలు తీసుకోవాలని పోలవరం ముంపు నిర్వాసితులు గిరిజన గిరిజనేతరులు కోరుకుంటున్నారు మిట్ట మధ్యాహ్నం మరియు రాత్రి 12గంటలు సమయంలో ఏమాత్రం భయం లేకుండా నిషేధిత ప్రాంతమైన పూడిపల్లి, వీరవరం, వీరవరం లంక గ్రామలలో పోలవరం బ్యాక్ వాటర్లో విచ్చలవిడిగా చేపల వేట నిర్వహిస్తున్నారనీ, ఇంత ధైర్యంగా చేపలవేట నిర్వహిస్తున్నారంటే సంబంధిత అధికారుల సహకారం లేకుండా జరగదని పోలవరం ముంపు నిర్వాసితులు చెప్పడం జరిగింది . ఇప్పటికే అనేక సందర్భాల్లో వివిధ పత్రికల్లో పెద్దపెద్ద వలలు పెట్టి చిన్నపాటి చేపలు కూడా వదలకుండా మైదాన ప్రాంతానికి తరలిస్తున్నారని వార్తలు వచ్చిన వాటి మీద ఎటువంటి చర్యలు తీసుకోకుండా అక్రమ వ్యాపారస్తులకు సహకరిస్తున్నారని నిర్వాసితులు అన్నారు. ఇంత పెద్ద ఎత్తున లక్షల్లో గిరిజన ప్రాంతంలో అక్రమ వ్యాపారాలు జరుగుతుంటే అల్లూరి జిల్లాకు సంబంధించిన ఐటిడిఏ అధికారులు, సబ్ కలెక్టర్,మత్స్యశాఖ అధికారులు అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమని నిర్వాసితులు అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోని పోలవరం నిర్వాసితులకు గిరిజన సొసైటీల ద్వారా చేపల వేట చేసుకొని ఉపాధి పొందే దానికోసం అన్ని విధాలుగా సహకరించి అవకాశం కల్పించాలని ముంపు నిర్వాసితులు కోరారు. దేవీపట్నం ప్రాంతంలో అనాధికారిక వ్యాపారాలు నిర్వహించటం, అక్రమ మద్యం, నిషేధిత ప్రాంతంలో విచ్చలవిడిగా చేపల వేట నిర్వహిస్తూ, గిరిజన ప్రాంతంలో ఉన్న ఖనిజ సంపదను కొల్లగొడుతూ కోట్ల రూపాయలు అర్జిస్తున్న కొవ్వూరు రామకృష్ణ అతని అనుచరుల పై విచారణ నిర్వహించి చర్యలు తీసుకోవాలని నిర్వాసితులు డిమాండ్ చేశారు.

# మన్యంలో అడ్డగోలుగా మద్యం మాఫియా

**-ఎక్కడికక్కడ బెల్ట్ షాపులు**





**రంపచోడవరం, మే 14 (తెలుగు రాష్ట్రం విలేఖరి):**

ఏజెన్సీ ప్రాంతలైన దేవీపట్నం,రంపచోడవరం,మారేడుమిల్లి, అడ్డతీగల, రాజవొమ్మంగి, వై.రామవరం, గంగవరం మండలాల్లో మద్యం మాఫియాకు అడ్డూ అదుపు లేకుండా పోతోందని,లక్షల్లో మద్యాన్ని కొనుగోలు చేస్తున్న వ్యాపారులు అక్రమంగా కోట్ల రూపాయలకు పడగలెత్తేందుకు మాఫియాకు తెరలేపారని, ఎమ్మార్పీ కంటే అధిక ధరలతో అడ్డగోలుగా దందా చేస్తున్నారని,పలువురు ఆరోపిస్తున్నారు.రంపచోడవరం నియోజకవర్గంలో మద్యం షాపుల వ్యాపారులు సిండికేట్ తో విచ్చలవిడి అమ్మకాలకు తెర లేపారు.అధికారుల కనుసన్నల్లోనే 24 గంటల పాటు బెల్ట్ షాపులలో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి. ఓవైపు వైన్ షాపులలో మరో వైపు బెల్ట్ షాపులలో అధిక రేట్లకు మద్యం విక్రయాలు జరుగుతున్నా ఎక్సైజ్ స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల తనిఖీలు చేపట్టకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. అధిక ధరలపై మద్యం ఆగడాలపై ఫిర్యాదు చేసేందుకు ఎవరైనా ఎక్సైజ్ కార్యాలయానికి వెళితే మాత్రం అక్కడ అధికారులు అందుబాటులో ఉండరని, కార్యాలయం చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగి ఎవరైనా మద్యం ఆగడాలపై ప్రశ్నిస్తే. 'నిజమా? మా దృష్టికి రాలేదే'.? అంటూ%౧%౧% అమాయకపు చూపులు చూడటం అధికారులకు పరిపాటిగా మారిందన్నారు. మండల కేంద్రంలో ఎక్కడపడితే అక్కడ తాగినోడికి తాగినంత మందు మస్తుగా దొరుకుతున్నదని ఏ గ్రామంలో చూసినా ఏ సందులో చూసినా బెల్టుషాపులు పుట్టగొడుగుల్లెక్క వెలుస్తున్నాయి. పగలు రాత్రి తేడా లేకుండా మద్యం బహిరంగంగా విక్రయిస్తున్నారు. ఏజెన్సీలో అధిక ధరలతో అక్రమ దందా, మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతుంది. ఈ విషయంలో సంబంధిత ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనబడుతోందన్నారు. పట్టపగలే బెల్టు షాపులకు మద్యం తరలివెళ్తున్న, తెలిపినప్పటికీ, మద్యం అక్రమ విక్రయాల పట్ల ఎక్సైజ్ అధికారులు తమకేమీ పట్టవు అన్నట్టు గాఢ నిద్రలో మునిగి పోయారని పలువురు విమర్శిస్తున్నారు.మరోవైపు బెల్ట్ షాపుల వల్ల మద్యపానం వినియోగం పెరగడమే కాకుండా నియంత్రణ లేని మద్యం అమ్మకాలతో అనేకమంది అప్పుల పాలవుతున్నారని, మహిళలు వేధింపులకు గురవుతారని,అల్లరి మూకలు పెట్రేగి పోతాన్నారని అందువల్ల బెల్ట్ షాపులను ఎక్కడకక్కడ కట్టడి చేయాలన్నారు. ప్రజల ఫిర్యాదులకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి వీటిపై కఠినంగా వ్యవహరించాలని కోరారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మద్యం అక్రమ దందాను నియంత్రించి, నిబంధనలను పాటించని వైన్ షాపులపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# రైతన్నా నేనున్నానంటున్న మంత్రి కందుల దుర్గేష్

## -మంత్రి దుర్గేష్ చొరవతో నిడదవోలు నియోజకవర్గంలో 8025 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు చర్యలు



**నిడదవోలు, మే 14 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

నిడదవోలు నియోజకవర్గంలో మరో 8025 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయనున్నట్లు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. అందులో భాగంగా నిడదవోలు మండలంలో 1000 మెట్రిక్ టన్నులు, పెరవలి మండలంలో 1000 మెట్రిక్ టన్నులు, ఉండ్రాజవరం మండలంలో 6025 మెట్రిక్ టన్నుల అదనపు ధాన్యం కొనుగోలుకు ఆదేశించినట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో నిడదవోలు మండలంలోని అట్లపాడు, డి.ముప్పవరం, కోరుపల్లి, మునిపల్లి, పందలపర్రు, సమిశ్రగూడెం-1, సమిశ్రగూడెం-2, తాళ్లపాలెంలలో ఒక్కో గ్రామంలో 100 మెట్రిక్ టన్నుల చొప్పున ధాన్యం సేకరించనున్నామన్నారు. సింగవరం గ్రామంలో 200 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు ఆదేశించినట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. అదే విధంగా పెరవలి మండలంలోని కానూరు-1, పిట్టల వేమరం, పెరవలి-1లో 150 మెట్రిక్ టన్నుల చొప్పున ధాన్యం సేకరిస్తామన్నారు. కానూరు అగ్రహారంలో 175 మెట్రిక్ టన్నులు, కాపవరంలో 75, నడుపల్లి, అజ్జారంలలో 50 మెట్రిక్ టన్నుల చొప్పున సేకరించనున్నామని పేర్కొన్నారు. అదే విధంగా ఖండవల్లి-3, ముక్కామల-1లో 100 మెట్రిక్ టన్నుల చొప్పున సేకరించనున్నారని వివరించారు.ఇక ఉండ్రాజవరం మండలంలోని కాల్దారి గ్రామంలో 1350, పసలపూడిలో 1100, మోర్త-2లో 950, ఉండ్రాజవరం-2,వడ్లూరులో 650 మెట్రిక్ టన్నుల చొప్పున, సత్యవాడలో 500, ఎస్ఆర్ పాలెంలో 400, తాడిపర్రులో 300, పలంగిలో 125 టన్నుల ధాన్యం సేకరించనున్నట్లు మంత్రి దుర్గేష్ వివరించారు. రైతు పండించిన ప్రతి ధాన్యం గింజ కొంటాం అని ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటామని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ అన్నారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులు ఎవరూ అధైర్యపడవద్దని, ధాన్యం సేకరణలో గతంలో పడిన పాట్లు ఏ ఒక్క రైతు పడకూడదని ప్రత్యేక శ్రద్ధ వహించామన్నారు. విత్తనం నుండి విక్రయం వరకు రైతన్నకు తానున్నానంటూ మంత్రి కందుల దుర్గేష్ భరోసానిచ్చారు. త్వరలోనే అన్నదాత సుఖీభవ పథకం అమలు అవుతుందని తెలిపారు.అన్నదాత ఆరుగాలం శ్రమించిన ధాన్యం కొనుగోళ్ల విషయంలో దుష్ప్రచారాలు నమ్మవద్దని సూచించారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో దగా పడ్డ రైతన్నకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందన్నారు. మంత్రి కందుల దుర్గేష్ చొరవతో ధాన్యం లక్ష్యం పెంపుకు చర్యలు తీసుకోవడంపై నియోజకవర్గ రైతులు హర్షం వ్యక్తం చేశారు. ప్రత్యేకించి ధాన్యం కొనుగోలు లక్ష్యం పెంచమని అడిగిన వెంటనే స్పందించి చర్యలు చేపట్టిన మంత్రి కందుల దుర్గేష్ పని తీరుపై నియోజకవర్గ రైతాంగం సంతోషం వ్యక్తం చేసింది. అంతేగాక కూటమి ప్రభుత్వం వచ్చాక ధాన్యం కొనుగోళ్లలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

## పార్టీ గెలుపు కోసం కష్టపడిన నాయకులు కమిటీల నియామకంలో గుర్తుకురాలేదా?





**దేవీపట్నం, మే 14(తెలుగు రాష్ట్రం విలేఖరి):**

నియోజక వర్గ పరిధిలోని దేవీపట్నం మండలం డి.యన్. పాలెం పంచాయతీకి సంబంధించిన టీడీపీ నాయకులు గ్రామాల్లో అడహక్ కమిటీల ద్వారా గ్రామ కమిటీ ప్రెసిడెంట్, కార్యదర్శుల నియామకాలు జరిగినప్పుడు మండలంలో ఎంతో కాలంగా టిడిపిలో సుదీర్ఘంగా పని చేస్తున్న మేము గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. ఏ కారణం చేత నియమాలను దొడ్డిదారిన నియమించారు. పార్టీకి ఓట్లు వేసేటప్పుడు మా కార్యకర్తల అవసరము ఉన్నప్పుడు కమిటీలు వేసేటప్పుడు మమ్మల్ని ఎందుకు పిలవక పోవాలి ఏ కారణం చేత తెలుగుదేశం పార్టీని మోసం చేస్తున్నారు. గత పది నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎలక్షన్లకు మమ్ములను పావులుగా వాడుకున్నారు ఓట్లు వేసేటప్పుడు కార్యకర్తల అవసరమా కమిటీలు వేసేటప్పుడు ఎందుకు పక్షపాతం చూపిస్తున్నారు. మీరు నియమించే కమిటీలు రేపు జరగబోయే మండల పార్టీ అధ్యక్ష పదవికి మీరు దగ్గరుండి ఓటు వేయించుకుంటారా మేము దీన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నాం. మీరు వేసిన గ్రామ కమిటీలను తక్షణమే రద్దు చేసి మరల కమిటీలు వేయాలి మీరు రద్దు చేయని ఎడల మంగళగిరి పార్టీ ఆఫీస్ నందు కమిటీలు యొక్క చైర్మన్, వర్ల రామయ్య, లోకేష్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. మేము ఫిర్యాదు చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నాము. మరి పార్టీకి జండా మోసే కార్యకర్తలకు అన్యాయం జరుగుతుంటే కొంత మంది టీడీపీ ముసుగులో వైసీపీ నాయకులకు కోవర్టులుగా పని చేస్తున్న దేవీపట్నం మండలంలో ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. దీనిపై మన కూటమి ప్రభుత్వం నియోజకవర్గంలో అవినీతి అరాచకాలను వెలుగులోకి రావాలంటే మండలాల నుంచి ఇంటిలిజెన్స్ నివేదికలను తెప్పించుకొని పార్టీకి కష్టపడే కార్యకర్తలకు న్యాయం చేసి తెలుగుదేశం పార్టీని ముందుకు తీసుకెళ్లాలని నేసిక బాపన్న దొర, జయరాజు, అన్నిక వెంకటరమణ, పాములేటి త్రిమూర్తులు రెడ్డి, పాములేటి సత్తిరెడ్డి, కలుం ప్రసాద్ దొర, వీక విజయ కుమారి (వార్డ్ మెంబర్) తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు కోరుకుంటున్నట్లు తెలిపారు.

## నిబంధనలకు విరుద్ధంగామైక్ ప్రచారం

### -జీలుగుమిల్లి సొసైటీ తీరుపై రైతుల విమర్శలు



**జీలుగుమిల్లి, మే14(తెలుగు రాష్ట్రం విలేకరి):**

జీలుగుమిల్లి సహకార సంఘం అధికారులు తీరు పలు విమర్శలకు తావిస్తోంది. అప్పు చెల్లించాల్సింది రైతులు వందల్లో ఉన్న గ్రామంలో ఒక కుటుంబాన్ని మైక్ ప్రచారం ద్వారా అవమానపరిచేలా ప్రచారం చేయడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. వివరాల్లో వెళితే జీలుగుమిల్లి సహకార సంఘంలో గత 30 సంవత్సరాలుగా రైతులు రుణాలు తీసుకొని సకాలంలో చెల్లించలేని 169 మంది రైతులు ఉన్నారని అధికారులు వెల్లడిస్తున్నారు. బకాయిలు చెల్లించాలని కనీస సమాచారం ఇవ్వకుండా ఒకే కుటుంబానికి చెందిన పదిమంది రైతుల పేర్లు పాంప్లెట్ రూపంలో తయారుచేసి, తనఖా పెట్టిన ఆ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని మైక్ ప్రచారం ద్వారా సొసైటీ పరిధిలోని గ్రామాలలో ప్రచారం చేయించడం ఇది కక్ష సాధింపు చర్యేనని రైతుల ఆరోపిస్తున్నారు. తనఖా పెట్టిన భూములు అమ్మకాలు జరుగుతున్నాయని ఎలాంటి ఆధారాలు లేకుండా గ్రామంలో ప్రచారం చేయడం సంబంధిత రైతులు పరువు తీయడమేనని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తనఖా పెట్టిన ఆస్తులు విక్రయాలు చేపట్టినప్పుడు సంబంధిత రైతులకు ఆధారాలతో నోటీసులు జారీ చేసి వివరణ తీసుకోవాలి. ఇవేమీ పట్టించుకోకుండా సొసైటీ అధికారులు నిబంధనలకు తూట్లు పొడుస్తూ అన్నం పెట్టే రైతన్నలను వేధించడమేనని, పైగా ఇది రాజకీయ కక్షలా కనబడుతుందని ప్రజలంతా విమర్శిస్తున్నారు. పైగా ఈ సహకార సంఘంలో పనిచేస్తున్న అధికారి బంధువులు, స్నేహితులు బకాయి దారులుగా ఉన్నప్పటికీ, వారి పేర్లను వెల్లడించకపోవడంపై సొసైటీ అధికారులు తీరుపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఏజెన్సీలో సహకార సంఘాల పనితీరు వాటి నిర్వహణ ప్రత్యేకంగా ఉంటుంది. ఇందుకు విరుద్ధంగా రైతులు ఆత్మ అభిమానం దెబ్బతీసేలా అధికారులు ప్రవర్తించడం సమంజసం కాదని రైతులు వాపోతున్నారు. సహకార సంఘంలో పని చేస్తున్న అధికారులు అంతా స్థానికులే కావడంతో వ్యక్తిగత కారణాల వలన ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని అభిప్రాయం వ్యక్తం అవుతుంది. స్థానికంగా ఉన్న అధికారులు ఇలానే ప్రవర్తిస్తే రుణాలు పొందే రైతులంతా మనోభావాలు దెబ్బతిని ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితికి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మైక్ ప్రచారం ద్వారా తమ మనోభావాలను దెబ్బతీసిన సంఘటనపై ఉన్నతాధికారులు విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని రైతుల కోరుతున్నారు.

## వేసవి విజ్ఞాన తరగతులలో జాతీయ పతాక అవగాహన



**జగ్గయ్యపేట, మే 14 (తెలుగురాష్ట్రం విలేకరి):**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశానుసారం జగ్గయ్యపేట పట్టణంలోని గ్రేడ్ 1 శాఖ గ్రంధాలయం లో వేసవి విజ్ఞాన తరగతులలో భాగంగా బుధవారం మొదటిగా విద్యార్థులకు పుస్తక పఠనం చేయించి అనంతరం ఉపాధ్యాయుడు పర్చా లక్ష్మణరావు విద్యార్థులు కు జాతీయ పతాకం లోని మూడు రంగులు కాషాయం, తెలుపు, ఆకుపచ్చ విశిష్టత మరియు జాతీయ పతాకం మధ్యలోని అశోక ధర్మచక్రం గురించి అవగాహన కల్పించి విద్యార్థులచే జాతీయ పతాకము చేత పట్టుకొని పాట పాడుతూ అభినయం చేసారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ అధికారిణి ఆలేటి ప్రభ, గెంటేల శకుంతలమ్మ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ జీ.డి.వి. ప్రసాద్, కవి ఉపాధ్యాయుడు దోసపాటి నాగేశ్వరరావు, గ్రంధాలయం సిబ్బంది శ్యామల, రమేష్, రాము పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో బూజు పట్టిన కోడి గుడ్లు



**జగ్గయ్యపేట, మే 14 (తెలుగురాష్ట్రం విలేకరి):**

అంగన్వాడి ఉదాంతం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. జగ్గయ్యపేట డాంగే నగర్ హనుమాన్ టెంపుల్ రోడ్ లో గల అంగన్వాడి కేంద్రంలో ప్రియాంక అనే ప్రెగ్నెన్సీ మహిళకు సుమారు 20 గుడ్లు ఇవ్వటం జరిగింది. వారు ఇంటికి వచ్చి గుడ్లు ని చూడగా అవి మొత్తం బూజు పట్టి నీలి రంగు లో ఉండటం జరిగింది అని అన్నారు. అంగన్వాడి కేంద్రం దగ్గరకు వెళ్లి మీరు ఇచ్చిన గుడ్లు బాగోలేదని చెప్పగా తీసుకుంటే తీసుకోండి లేకపోతే లేదు, అవి బాగోలేకపోతే మమ్మల్ని ఏం చేయమంటారు? తినకపోతే పారేయండి అని బదులిచ్చారని అన్నారు. మమ్మల్ని అడిగితే మేమేం చేయాలి అవి ప్రభుత్వం ఇచ్చే దానికి మేము చేసేది ఏమీ లేదు అని అందులో వర్క్ చేస్తున్న అంగన్వాడి టీచర్ వచ్చిన వారి పట్ల దురుసుగా మాట్లాడుతుందని బాధితులు తెలిపారు. అనేక రకాల రోగాలతో ప్రజలు ఇబ్బంది పడుతుంటే వీరు నిర్లక్ష్యం కారణంగా కొత్త రోగాలు తెచ్చుకునే అవకాశం ఉంది గనుక ఉన్నతాధికారులు వాటిని పర్యవేక్షించి చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా బాధితులు వేడుకుంటున్నారు.

## ప్రజలపై శ్రీ దుర్గా భవాని అమ్మవారి ఆశీస్సులు ఉండాలి





**జగ్గయ్యపేట, మే 14 (తెలుగురాష్ట్రం విలేకరి):**

విజయవాడ పున్నమి ఘాట్ శ్రీ దుర్గా భవాని దేవస్థానం త్రయాహ్నిక దీక్షా పూర్వక పునః ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమానికి ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను హాజరయ్యారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించే అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమంలో భాగంగా స్వయంగా వడ్డించారు. అనంతరం మాట్లాడుతూ కృష్ణా నది పరివాహక ప్రాంతంలో భారీ దేవస్థానాన్ని అమ్మవారి పేరిట నిర్మించడం శుభసూచకమన్నారు. అమ్మ వారి ఆశీస్సులు దేశ ప్రజలతో పాటు భారతదేశ సైన్యానికి కూడా ఉండాలని ఆయన అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. గుడి నిర్మాణం కోసం పార్టీ నాయకులు ఎస్.ఎన్. మూర్తి లక్ష రూపాయలు విరాళం కూడా అందించడం అభినందనీయ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా విజయవాడ పశ్చిమ నియోజకవర్గ నాయకులు కొప్పిరెడ్డి సూర్య నారాయణమూర్తి, స్టాలిన్, బియ్యాజి గన్ను శంకర్, ముద్రబోయిన దేవిక, కురాకుల సురేష్ గంజి పవన్, రాజా నాయుడు, తమ్మిన లీల కరుణాకర్, కురాకుల సురేష్, నామన కార్తీక్ చంద్ర, మారేపల్లి శ్యాంసుందర్ మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా స్వామివారి శ్రీ పుష్పయాగ మహెూత్సవం



**అన్నవరం మే 14 (తెలుగురాష్ట్రం విలేకరి):**

కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం జరిగిన కళ్యాణం వత్సవలో చివరి రోజు వేశాఖ బహుళ పాద్యమి మంగళవారం జరిగిన స్వామివారి శ్రీ పుష్ప యాగ మహెూత్సవం అత్యంత వైభవంగా భక్తులకు కనుల పండగా జరిగినది.రాత్రి ఏడు గంటలకు నూతన దంపతులను సత్యనారాయణ స్వామివారిని,అనంతలక్ష్మీ అమ్మవార్లను మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రలతో నడుమ స్వామివారిని నిత్య కళ్యాణ మండపం వద్దకు ఉరేగుంపుగా తీసుకుని వచ్చారు.అక్కడ వివిధ రకారకాల పువ్వులతో అలంకరించిన వేదికపై స్వామి అమ్మవార్లను పెండ్లి పెద్దలైన సీతారాములను వేరుగా ఆశీసులు గావించి పండితులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వివిధ రకాల పుష్పమాలికలతో అలంకరించిన ఊయలలో శేషపానుపై శయనించిన విష్ణుమూర్తి లక్ష్మీదేవిగా అలంకరించి వేదపండితులు వేద మంత్రాలు పఠించారు. అనంతరం పలు రకాల పుష్పలతో స్వామిఅమ్మవార్లను అర్చించారు.14 రకాల పండ్లు 9 రకాల పిండి వంటలను నివేదించారు. పండితులు ఊయల ఉపుతూ పవళి%శీ%పు సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వేదపండితులు ఆలయ ధర్మకర్త ఐ వి రోహిత్ ఆలయ కార్యనిర్వహరణ అధికారి వీర్ల సుబ్బారావు దంపతులకు హాజరైన మహిళలకు తాంబూలం రవికలు వస్త్రాలు ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అచ్చకులు కోట సుబ్రమణ్యం,దేవస్థానం సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.


## మావుళ్ళమ్మ అమ్మవారి ఆలయంలో చలి వేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు



**భీమవరం మే 14, (తెలుగురాష్ట్రం విలేకరి):**

వేసవిలో దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు దోహదం చేస్తాయని, పుణ్య క్షేత్రాల వద్ద ఇటువంటి చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం శ్రీమావుళ్ళమ్మ అమ్మవారి ఆలయం వద్ద బుధవారం చలి వేంద్రాన్ని ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు. ప్రతి ఏడాది మావుళ్ళమ్మ దేవస్థాన సభ్యులు దాతల సహకారంతో ఏర్పాటు చేయడం శుభ పరిణామమని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. వేసవిలో ప్రతిఒక్కరూ ప్రధాన కూడలిలో ఇటువంటి మజ్జిగ చలివేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ముందుగా ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో బుద్ధ మహాలక్ష్మి నగేష్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు, ఆలయ మాజీ చైర్మన్ కారుమూరి సత్యనారాయణ మూర్తి , రావాడ రామ్మోహన్ రావు, ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## లక్ష గులాబీలతో బాల త్రిపుర సుందరి అమ్మవారికి అలంకరణ



**భీమవరం మే 14, (తెలుగురాష్ట్రం విలేకరి):**

భీమవరం మెంటేవారి తోటలోని శ్రీబాల త్రిపుర సుందరి అమ్మవారి ఆలయ వార్షికోత్సవ మహెూత్సవంలో భాగంగా రెండో రోజు బుధవారం అమ్మవారికి లక్ష గులాబీ పుష్పాలతో అలంకరణ చేశారు. ఆలయ అభివృద్ధి కమిటీ పర్యవేక్షణలో తోటకూర కృష్ణ, ఫణి లక్ష్మీ దంపతులచే ఆలయ అర్చకులు అమ్మవారికి లలితా పారాయణం, హారతులు, నీరాజన మంత్ర పుష్పాలతో అభిషేకాలను నిర్వహించారు. అనంతరం అమ్మవారికి లక్ష గులాబీలు, వివిధ రకాల పుష్పాలతో పూజ చేసి ప్రత్యేక అలంకరణ చేశారు. గురువారం ముగింపు రోజున 100 కేజీల పులిహార నైవేద్యం నిర్వహిస్తున్నామని తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

# రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ.. రిటైరైనా
# ‘ఏ ప్లస్’ గ్రేడ్‌లోనే: బీసీసీఐ



ముంబయి:

**టీ20, టెస్టులకు రోహిత్‌శర్మ, విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించినా ‘ఏ ప్లస్’ గ్రేడ్‌లోనే కొనసాగిస్తామని బీసీసీఐ వెల్లడించింది. ఇప్పటికీ వీరిద్దరు భారత క్రికెట్‌లో భాగమేనని, ఏ ప్లస్ గ్రేడ్ సౌకర్యాలన్నీ కల్పిస్తామని తెలిపింది. ఈ విషయాన్ని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా ధ్రువీకరించారు. ఏ ప్లస్ గ్రేడ్ కాంట్రాక్టు ఉన్న ఆటగాళ్లు.. రూ.7 కోట్ల వార్షిక ప్యాకేజీని పొందుతారు. టీమ్‌ఇండియా 2024 టీ20 ప్రపంచ కప్ సాధించిన అనంతరం రోహిత్, కోహ్లీ అంతర్జాతీయ టీ20లకు వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే. ఇటీవల టెస్టులకు కూడా రిటైర్మెంట్ ప్రకటించిన ఈ ఇద్దరు దిగ్గజ ఆటగాళ్లు ఇకపై భారత్ తరఫున వన్డేల్లో మాత్రమే ఆడనున్నారు.**

### బీసీసీఐ వార్షిక కాంట్రాక్టు.. ఎవరికి ఏది?

ఎం (ఏడాదికి రూ.7 కోట్లు): రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా, జస్‌ప్రీత్ బుమ్రా

ఎ (రూ.5 కోట్లు): సిరాజ్, కేఎల్ రాహుల్, శుభ్‌మన్ గిల్, హార్దిక్ పాండ్య, మహ్మద్ షమి, రిషబ్ పంత్

బి (రూ.3 కోట్లు): సూర్యకుమార్ యాదవ్, కుల్‌దీప్ యాదవ్, అక్షర్ పటేల్, యశస్వి జైస్వాల్, శ్రేయస్ అయ్యర్

సి (రూ.కోటి): నితీశ్‌కుమార్ రెడ్డి, తిలక్ వర్మ, రుతురాజ్ గైక్వాడ్, శివమ్ దూబె, రవి బిష్ణోయ్, వాషింగ్టన్ సుందర్, ముకేశ్ కుమార్, సంజు శాంసన్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ, రజత్ పాటీదార్, ధ్రువ్ జురెల్, సర్ఫరాజ్

# టెస్ట్ కెప్టెన్సీ సంగతి తర్వాత.. గిల్ ముందు టీమ్‌లో స్థానం సుస్థిరం చేసుకోవాలి: శ్రీకాంత్

**టెస్ట్ క్రికెట్‌కు రోహిత్ శర్మ రిటైర్‌మెంట్ తర్వాత కెప్టెన్ అయ్యే అన్ని అర్హతలు జస్ప్రీత్ బుమ్రాకు ఉన్నాయని టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ కృష్ణమాచారి శ్రీకాంత్ అన్నాడు. శుభ్‌మన్ గిల్‌పై కెప్టెన్సీని రుద్దకూడదని అభిప్రాయం వ్యక్తంచేశాడు. అతడు ముందు టీమ్‌లో కుదురుకొని, స్థానం సుస్థిరం చేసుకోవాలని సూచించాడు. తన దృష్టిలో గిల్ ప్రస్తుత SENA (దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా) పరిస్థితుల్లో తుదిజట్టులో కచ్చితంగా లేడని పేర్కొన్నాడు. అలాగే బుమ్రా వర్క్‌లోడ్ మీద వ్యక్తమవుతున్న ఆందోళనలను కూడా శ్రీకాంత్ తోసిపుచ్చాడు. కేఎల్ రాహుల్, రిషభ్‌పంత్‌లలో ఎవరైనా ఒకర్ని వైస్ కెప్టెన్ చేయాలి. అప్పుడు బుమ్రా ఆడని ఒకటి రెండు టెస్టుల్లో వీళ్లు కెప్టెన్సీ బాధ్యతలు మోస్తారని చెప్పాడు.**

“అంతా శుభ్‌మన్ గిల్‌ను కాబోయే కెప్టెన్ అంటున్నారు. కానీ నా దృష్టిలో అతడికి తుది జట్టులోనే స్థానం పదిలం కాదు. కేఎల్ రాహుల్, రిషభ్‌పంత్‌కు కెప్టెన్సీ ఇవ్వనిపక్షంలో కచ్చితంగా జస్ప్రీత్ బుమ్రాకు ఇవ్వాలి. నేనే ఒకవేళ సెలక్షన్ కమిటీకి ఛైర్మన్ అయితే



ముమ్మాటికీ బుమ్రాకే కెప్టెన్సీ ఇస్తాను. ‘ఎన్ని మ్యాచ్‌లు వీలుంటే అన్ని ఆడు. మిగతా బాధ్యతలు వైస్ కెప్టెన్‌గా కేఎల్ రాహుల్ లేదా రిషభ్ పంత్ చూసుకుంటారు’ అని నేను అతడితో చెబుతాను. ఎందుకంటే టీమ్‌లో ఈ ఇద్దరి స్థానం సుస్థిరం కాబట్టి. సెలక్టర్లు ఏం ఆలోచిస్తున్నారో నాకు తెలియదు. కానీ ఇదైతే నా ఎంపిక’ అని కృష్ణమాచారి శ్రీకాంత్ కుండ బద్దలు కొట్టాడు.

# ఐపీఎల్ ప్లేఆఫ్స్‌కు దక్షిణాఫ్రికా ఆటగాళ్లు దూరం.. ప్రభావం ఈ జట్ల మీదే!

**దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా జట్లు జూన్ 11న లార్డ్స్ వేదికగా వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్‌లో తలపడనున్నాయి. అయితే ఇందులో సౌతాఫ్రికా తరఫున పాల్గొనబోయే ఆటగాళ్లు ఐపీఎల్ ప్లేఆఫ్స్‌నకు దూరం కానున్నారు. పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి నేపథ్యంలో భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ నిర్వహించింది. అనంతరం భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈనేపథ్యంలో ఐపీఎల్ అర్ధంతరంగా వాయిదా పడింది. తర్వాత ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదరడంతో, తిరిగి మే 17న ఇండియన్ ప్రీమియర్ లీగ్ ప్రారంభమై, ఫైనల్ జూన్ 3 న జరగనుందని బీసీసీఐ ప్రకటించింది.**

ఈ తాజా ఐపీఎల్ షెడ్యూల్ వల్ల డబ్ల్యూటీసీ సన్నాహకాల్లో దక్షిణాఫ్రికా ఆటగాళ్లకు ఆటంకం కలగనుంది. అందుకే సౌతాఫ్రికా క్రికెట్ బోర్డు తమ ఆటగాళ్లను ముందు అనుకున్న ప్రణాళిక ప్రకారం మే 26నే స్వదేశానికి పంపాలని బీసీసీఐని కోరుతోంది. తమ మొదటి ప్రాధాన్యం వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్ అని చెబుతోంది. ‘మా ప్రథమ ప్రాధాన్యం డబ్ల్యూటీసీ ఫైనల్‌లో ఆడటం. అందుకే టెస్ట్ జట్టులో భాగమయ్యే మా ఆటగాళ్లు మే 26న కచ్చితంగా తిరిగిరావాలని అనుకుంటున్నాం. బీసీసీఐని కూడా మేం ఇదే కోరుతున్నాం’ అని సౌతాఫ్రికా క్రికెట్ బోర్డు డైరెక్టర్ ఈనాక్ నిక్వే విలేకరుల సమావేశంలో అన్నారు.

దక్షిణాఫ్రికా ప్రధాన కోచ్ షుక్రి కాన్రాడ్ కూడా క్రికెట్ బోర్డు వైఖరినే వెలిబుచ్చాడు. ‘ఐపీఎల్, బీసీసీఐతో మాకు జరిగిన ఒప్పందం ప్రకారం మా ఆటగాళ్లు మే 26న తిరిగి రావాలి. మేం డబ్ల్యూటీసీ ఫైనల్ కోసం మే 30న బయలుదేరాల్సి ఉంటుంది. అప్పుడే మాకు



తగినంత సమయం దొరుకుతుంది. ప్రస్తుతానికి, మేము దీనిపై వెనక్కి తగ్గడం లేదు’ అని అంటున్నాడు.

ప్రస్తుతం ఐపీఎల్ ఆడుతూ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిఫ్ ఫైనల్లో పాల్గొననున్న దక్షిణాఫ్రికా ఆటగాళ్లు వీరే..: కగిసో రబాడ (గుజరాత్ టైటాన్స్), లుంగి ఎంగిడి (రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు), ట్రిస్టన్ స్టబ్స్ (దిల్లీ క్యాపిటల్స్), ఐడెన్ మార్‌క్రమ్ (లక్నో సూపర్ జెయింట్స్), ర్యాన్ రికెల్టన్, కార్బిన్ బాష్ (ముంబై ఇండియన్స్), మార్కో యాన్సెన్ (పంజాబ్ కింగ్స్), వియాన్ ముల్డర్ (సన్‌రైజర్స్ హైదరాబాద్).

ఐపీఎల్ ప్లే ఆఫ్స్ బరిలో నిలవడం కోసం గుజరాత్ టైటాన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ముంబయి ఇండియన్స్, పంజాబ్ కింగ్స్, దిల్లీ క్యాపిటల్స్, లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ రేసులో ఉన్నాయి.

# భారత్-పాక్ వివాదంలో హేజిల్‌వుడ్.. ఏం జరిగింది?




**భారత్- పాక్ మధ్య ఉద్రిక్తతలు ప్రస్తుతానికి చల్లారినప్పటికీ.. రాజకీయంగా మాత్రం ఆ వేడి ఇంకా కొనసాగుతోంది. మరోవైపు ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతల తలెత్తినప్పటి నుంచి ఫేక్ పోస్టుల పరంపర కొనసాగుతోంది. సామాజిక మాధ్యమాల్లో ఏది నిజమో, ఏది అబద్ధమో తెలుసుకోలేని పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో ఆసీస్ ఫాస్ట్ బౌలర్ జోష్ హేజిల్‌వుడ్ ఫేక్‌న్యూస్ బారిన పడ్డారు. ఆ కామెంట్స్ భారత్‌కు అనుకూలంగా, పాక్‌కు వ్యతిరేకంగా ఉన్నప్పటికీ.. ఫేక్ అని తెలీడంతో హేజిల్‌వుడ్ వ్యక్తిగత సిబ్బంది, తాను ప్రాతినిథ్యం వహిస్తున్న ఐపీఎల్ టీమ్ తక్షణమే స్పందించాల్సి వచ్చింది.**

ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో ఐపీఎల్ మ్యాచులను తాత్కాలికంగా వాయిదా వేసిన సంగతి తెలిసిందే. దీంతో హేజిల్‌వుడ్ సహా ఆసీస్ క్రికెటర్లంతా స్వదేశానికి పయనమయ్యారు. ఈ క్రమంలో హేజిల్‌వుడ్ పేరిట ఓ ఫేక్ పోస్ట్ వైరల్‌గా మారింది. ఆస్ట్రేలియన్ క్రికెటర్ అయిప్పటికీ.. పాక్ ఉగ్రవాదులపై ధైర్యంగా పోరాడుతున్న భారత సాయుధ దళాలకు మద్దతు ఇస్తున్నట్లు అందులో ఉంది. ‘మీ పోరాటం కేవలం భారత్ కోసమే కాదు.. సురక్షితమైన ప్రపంచం కోసం’ అనేది ఆ పోస్టు సారాంశం. ఈ ఫేక్‌న్యూస్‌పై ఆస్ట్రేలియా మీడియాలో కథనాలు వచ్చాయి. దీనిపై హేజిల్‌వుడ్ మేనేజర్ మీడియాకు వివరణ ఇచ్చారు. ఆయనకు ట్విటర్, ఇన్‌స్టా వంటి అధికారిక సోషల్‌మీడియా ఖాతాలేవీ లేవని పేర్కొన్నారు. మరోవైపు ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కూడా తక్షణమే స్పందించింది. ఫేక్ అకౌంట్ నుంచి పోస్టును డిలీట్ చేయించడంతో పాటు ఆ అకౌంట్‌ను కూడా తొలగించేలా చేసింది.

# వాళ్ల రిటైర్మెంట్ ఆశ్చర్యం కలిగించింది

ఇంగ్లాండ్ పర్యటన నేపథ్యంలో విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ టెస్టు క్రికెట్ నుంచి రిటైర్ కావడం చాలా ఆశ్చర్యం కలిగించిందని మాజీ కెప్టెన్ అనిల్ కుంబ్లే అన్నాడు. వాళ్లిద్దరూ మైదానంలో వీడ్కోలుకు అర్హులని చెప్పాడు. కోహ్లి సోమవారం టెస్టు క్రికెట్‌కు గుడ్‌బై చెప్పిన నేపథ్యంలో కుంబ్లే స్పందించాడు. “వాళ్ల రిటైర్మెంట్ చాలా ఆశ్చర్యకరం. ఇద్దరు గొప్ప ఆటగాళ్లు కొన్ని రోజుల వ్యవధిలో రిటైరయ్యారు. ఇది నేను ఊహించలేదు. ముఖ్యంగా టెస్టు క్రికెట్ ఇంకొన్నేళ్లు ఆడగల సామర్థ్యం కోహ్లిలో ఉందని అనుకున్నా. అతడిప్పుడు కేవలం వన్డే క్రికెట్లో కొనసాగుతాడు. బాగా ఆలోచించే కోహ్లి నిర్ణయం తీసుకున్నాడని అనుకుంటున్నా” అని కుంబ్లే చెప్పాడు. “వాళ్లిద్దరూ ఎలాంటి సందడి లేకుండా నిష్క్రమించారు. ప్రతి ఆటగాడూ తాను కోరుకున్నప్పుడు రిటైర్ కావడానికి అర్హుడు. కానీ మైదానంలో విడ్కోలు తీసుకుంటే




బాగుంటుంది. అశ్విన్ ఇంతకుముందు సిరీస్ మధ్యలో రిటైరయ్యాడు. రోహిత్, కోహ్లి, అశ్విన్‌లు మైదానంలో గొప్ప వీడ్కోలుకు అర్హులు” అని అన్నాడు.

# జస్ప్రీత్ బుమ్రా కెప్టెన్సీకి అర్హుడు కానీ..: అశ్విన్

**సుదీర్ఘ ఫార్మాట్‌కు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఇటీవలే కొన్ని రోజుల వ్యవధిలో ఒకరి తర్వాత మరొకరు తమ రిటైర్‌మెంట్లను వరుసగా ప్రకటించారు. జూన్‌లో టీమ్‌ఇండియా అయిదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్ ఆడేందుకు ఇంగ్లండ్‌లో పర్యటించనుంది. ఈ నేపథ్యంలో ఆటగాళ్ల ఎంపికతో పాటు.. భారత జట్టుకు సారథిని ఎన్నుకునే బాధ్యత సెలక్టర్లపై ఉంది. జస్ప్రీత్ బుమ్రా కెప్టెన్ పాత్రకు సరిగ్గా సరిపోతాడని టీమ్‌ఇండియా మాజీ ఆటగాడు రవిచంద్రన్ అశ్విన్ అభిప్రాయపడుతున్నాడు. కానీ మరోవైపు శుభ్‌మన్‌గిల్ పేరు ఎక్కువగా వినిపిస్తోంది.**

‘రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఇద్దరూ ఇలా ఒకేసారి ఎందుకు రిటైర్‌మెంట్ ప్రకటించారో నాకు తెలియదు. ఇది నిజంగా ఇండియన్ క్రికెట్‌కు పరీక్ష సమయం. ఇకపై టీమ్‌ఇండియా కోచ్ గౌతమ్ గంభీర్ కీలకం




కానున్నాడు. ఇంగ్లండ్‌లో పర్యటించబోయే భారత జట్టులోని ఆటగాళ్లు దాదాపు కొత్తవాళ్లు. ఈ టీమ్‌లో బుమ్రానే సీనియర్. నా అభిప్రాయం ప్రకారం అతడికి కెప్టెన్ అయ్యే అన్ని అర్హతలూ ఉన్నాయి. కానీ తుది నిర్ణయం మాత్రం సెలక్టర్లదే’ అని అశ్విన్ తన యూట్యూబ్ ఛానల్‌తో అన్నాడు.

రో- కో ద్వయం నిష్క్రమణ తర్వాత టీమ్‌ఇండియా ముందున్న సవాళ్ల గురించి కూడా ఈ లెగ్ స్పిన్నర్ మాట్లాడాడు. ‘విరాట్, కోహ్లీల రిటైర్‌మెంట్ తర్వాత భారతజట్టులో సారథ్య శూన్యత ఆవహించింది. ఇంగ్లండ్ టూర్ ముంగిట అనుభవానికి ఎంతో ప్రాధాన్యం ఉంది. దాన్ని మనం కొనలేం. ఏదిఏమైనా మనం ఈ టూర్‌లో విరాట్ ఎనర్జీని, రోహిత్ శర్మ వ్యూహాలను మిస్ కానున్నాం’ అని రవిచంద్రన్ అశ్విన్ అభిప్రాయపడ్డాడు.

## విజయ్ దేవరకొండ 'కింగ్‌డమ్' రిలీజ్ వాయిదా..! కారణాలేంటో చెప్పిన సితార ఎంటర్‌టైన్‌మెంట్స్..!




విజయ్ దేవరకొండ హీరోగా దర్శకుడు గౌతమ్ తిన్ననూరి తెరకెక్కిస్తున్న యాక్షన్ థ్రిల్లర్ డ్రామా మూవీ కింగ్‌డమ్. ఈ మూవీ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో సినిమాకు సంబంధించి మేకర్స్ కీలక అప్‌డేట్‌ని మేకర్స్ అందించారు. ఈ మూవీ రిలీజ్‌ని వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సోషల్ మీడియా వేదికగా ఈ విషయాన్ని వెల్లడించింది. ముందుగా ప్రకటించిన తేదీ ప్రకారం ఈ మూవీ మే 30న విడుదల కావాల్సింది. ఈ మూవీని జులై 4న విడుదల చేయనున్నట్లు నిర్మాణ సంస్థ వెల్లడించింది. కింగ్‌డమ్ మూవీని మే 30న విడుదల చేయాలని ఎంతో ప్రయత్నించామని.. కానీ, ఇటీవల దేశంలో ఊహించని ఘటనలు జరిగాయని పేర్కొంది.దేశంలోని వాతావరణం కారణంగా, ప్రమోషన్‌లు కష్టంగా మారాయని.. ఈవెంట్స్ నిర్వహించడం సరికాదని వాయిదా వేసినట్లు పేర్కొన్నారు. జులై 4న మూవీని విడుదల చేస్తామని సితార ఎంటర్‌టైన్‌మెంట్ ప్రకటించింది. మూవీ ఆలస్యంగా వచ్చినా అభిమానుల ప్రేక్షకుల అంచనాలకు తగ్గకుండా ఉంటుందని పేర్కొంది. ఇదిలా ఉండగా.. ఇప్పటికే విడుదలైన మూవీకి స్పందించిన స్పెషల్ వీడియోకు మంచి స్పందన వచ్చింది. దాంతో మూవీనిపై భారీ అంచనాలున్నాయి. ఈ మూవీని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ మూవీలో హీరోయిన్‌గా భాగ్యశ్రీ బోర్సే నటిస్తున్నది. సత్యదేవ్ కీలకపాత్రలో నటిస్తున్నాడు. అనిరుధ్ రవిచంద్ర మ్యూజిక్ అందిస్తున్నాడు. ఈ మూవీ షుటింగ్‌ను హైదరాబాద్, విశాఖపట్నం, కేరళ, శ్రీలంకలో చిత్రీకరించినట్లు సమాచారం.

## నా పిల్లల విషయంలో అలా చేస్తే నాలోని కాళిని చూస్తారంటూ ప్రీతి జింతా వార్నింగ్



బాలీవుడ్ బ్యూటీ ప్రీతి జింతా తన క్యూట్‌నెస్‌తో పాటు నటనతో ఎంతగానో అలరించింది. 90లలో ప్రీతి జింతా ఓ ఊపు ఊపేసింది. ఇప్పుడు ఐపీఎల్‌లో పంజాబ్‌కి సహ యజమానిగా వ్యవహరిస్తుంది. అయితే ఇప్పుడు విరామం దొరకడంతో పిల్లలతో ఎంజాయ్ చేస్తుంది. జై మరియు జియాతో సరదాగా గడుపుతూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటుంది. ఇక సోషల్ మీడియా ద్వారా అభిమానులతో సంభాషిస్తూ ఆసక్తికర విషయాలు తెలియజేస్తుంది. %ూహీూ% సెషన్ సందర్భంగా, ఒక అభిమాని ప్రీతిని "సాధారణ ప్రజలకు మీ గురించి తెలియని ఒక విషయం ఏమిటి అని ప్రశ్నించాడు.దానికి ప్రీతి స్పందిస్తూ.. ఆలయాలలో , బాత్రూంలో, భద్రతా తనిఖీల సమయంలో ఫొటోలు తీస్తే ఇష్టం ఉండదు. ఈ సమయాలలో తప్ప మిగతా సమయంలో ఫొటో అడిగిన సమస్య ఉండదు. నా పిల్లల ఫోటోలు తీస్తే నాలోని 'కాళి' బయటకు వస్తుంది. నేను ఎంతో సరదా మనిషిని . నా అనుమతి లేకుండా వీడియోలు తీయొద్దు. చాలా ఇబ్బందికరంగా ఉంటుంది. ఏదైన నన్ను నేరుగా అడగండి, దయచేసి నా పిల్లలను వదిలేయండి అంటూ ప్రీతి జింతా చెప్పుకొచ్చింది. చాట్ ముగింపులో అందరికీ ధన్యవాదాలు అంటూ తెలిజయేసింది ప్రీతి జింతా.అయితే ఈ చాట్ నాకు చాలా ఇష్టంటా ఉంటుంది. ప్రశ్నలు చాలా బాగుంటాయి. వింతగా ఉంటాయి.మీడియా వారు నేను చెప్పిన విషయాలు మొత్తం రాయాలి, కట్ చేసి రాయొద్దు అంటూ ప్రీతి జింతా కోరింది. ప్రీతి జింతా హిందీతో పాటు తెలుగు సినిమాలలో నటించింది. దిల్ సే.. చిత్రంతో సినీ రంగ ప్రవేశం చేసిన ఈ భామ అదే సంవత్సరం సోల్జర్ చిత్రంలో కూడా నటించారు. ఈ రెండు చిత్రాలు ఆమెకు మంచి గుర్తింపు తెచ్చిపెట్టాయి. క్యా కెహనా (2000), దిల్ చాహ్తా హై (2001), కల్ హెూ నా హెూ (2003) చిత్రాలతో కూడా అలరించింది. తెలుగులో మహేష్ బాబు, వెంకటేష్ వంటి స్టార్ హీరోలతో నటించి మెప్పించింది. తన అందం, ముఖ్యంగా ఆమె చిరునవ్వుతో ఎంతో మంది అభిమానులను సంపాదించుకుంది.. ప్రీతి జింటా వ్యక్తిగత విషయానికి వస్తే.. ఆమె 2016లో అమెరికన్ వ్యాపారవేత్త జీన్ గుడ్‌ఎనఫ్‌ను వివాహం చేసుకున్నారు. దంపతులకు 2021లో సరోగసీ ద్వారా కవల పిల్లలు జన్మించారు. వీరికి ఒక బాబు (జై) , ఒక పాప (జియా) ఉన్నారు.

## పవన్ ఫ్యాన్స్ కు గుడ్ న్యూస్..




పవర్ స్టార్ పవన్ కల్యాణ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'ఓజీ' (ఒరిజినల్ గ్యాంగ్‌స్టర్) సినిమాకు సంబంధించి ఒక ముఖ్యమైన అప్‌డేట్ వచ్చింది. పవన్ కల్యాణ్ బుధవారం నుంచి ఈ సినిమా చిత్రీకరణలో పాలుపంచుకుంటున్నారని చిత్ర నిర్మాణ సంస్థ పీఆర్ టీమ్ అధికారికంగా తెలియజేసింది. "అసలైన 'ఓజీ' సెట్‌లోకి అడుగుపెట్టారు" అంటూ వారు చేసిన ప్రకటనతో పవన్ ఫ్యాన్స్ ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ఇటీవలే ప్రారంభమైన ఈ సినిమా షుటింగ్, ప్రస్తుతం తుది దశకు చేరుకుంది. పవన్ కల్యాణ్ డేట్స్ కోసమే చిత్ర బృందం వేచి చూసినట్లు సమాచారం. ఆయనకు సంబంధించిన కీలక సన్నివేశాలు మినహా, మిగిలిన నటీనటుల భాగాల చిత్రీకరణ ఇప్పటికే పూర్తయినట్లు తెలుస్తోంది. తాజా షెడ్యూల్‌తో సినిమా మొత్తం చిత్రీకరణను ఒకేసారి పూర్తి చేయాలని దర్శకుడు సుజీత్, నిర్మాత డీవీవీ దానయ్య ప్రణాళికలు సిద్ధం చేసినట్లు సమాచారం.

## ఆ హీరోయిన్ దగ్గర జాబ్ చేసే ఛాన్స్.. క్వాలిఫికేషన్స్ ఇవే..!



నిరుద్యోగులకి జాబ్ దొరికింది అంటే ఆ ఆనందమే వేరు. ఇక హీరోయిన్ దగ్గర జాబ్ చేసే ఛాన్స్ వస్తే ఎగిరి గంతేయాల్సిందే. మరి ఆ అవకాశాన్ని ఎందుకు మిస్ చేసుకుంటారు. మల్లేశం సినిమాతోనే మంచి నటిగా గుర్తింపు తెచ్చుకున్న అనన్య నాగళ్ల ప్లే బ్యాక్ అనే సినిమాతో సక్సెస్ సాధించింది. ఇక వకీల్ సాబ్ చిత్రంతో అందరి దృష్టిని ఆకర్షించింది. ప్రతి సినిమతో తన మార్క్ సెట్ చేస్తున్న అనన్య నాగళ్ల సిల్వర్ స్క్రీన్ మీద నటిగా పేరు తెచ్చుకుంది. ఇక సోషల్ మీడియాలో ఫోటో షుట్లతో మెప్పిస్తుంటుంది. ఉన్నత చదువులు అభ్యసించి సాఫ్ట్ వేర్ ఇంజినీర్ గా కెరీర్ ప్రారంభించిన ఈ అమ్మడు సినిమాలపై మక్కువతో ఇండస్ట్రీలోకి వచ్చింది. అయితే మొదట షార్ట్ ఫిల్మ్స్ చేసి ఆ తర్వాత హీరోయిన్‌గా మారింది.అనన్య నాగళ్ల ప్లే బ్యాక్, మ్యాస్ట్రో, ఊర్వశివో రాక్షసివో, శాకుంతలం, తంత్ర, డార్లింగ్, పొట్టేల్, శ్రీకాకుళం షెర్లాక్ హెూమ్స్ తదితర సినిమాల్లో హీరోయిన్ గా , సెకెండ్ ఫీమెల్ లీడ్ రోల్స్ నటించి ప్రేక్షకులని మెప్పించింది. మధ్య మధ్యలో వెబ్ సిరీస్‌లు కూడా చేస్తుంది. అయితే అనన్య నాగళ్లకి సేవా భావం చాలా ఉంది. విపత్తు వచ్చినప్పుడు, ఎవరైన ఇబ్బందుల్లో ఉన్నప్పుడు తన వంతు సాయం చేస్తూ ఉంటుంది. తెలుగు రాష్ట్రాల్లో వరదలు సంభవించినప్పుడు తనకు తోచినంత విరాళం అందించింది. అలానే హైదరాబాద్ నగరంలో రాత్రిళ్లు రోడ్లపైనే నిద్రించే పేదలు, అనాథలకు దుప్పట్లు పంపిణీ చేసి అందరి మనసులు గెలుచుకుందిఇక పహల్గాం ఉగ్రదాడిలో మరణించిన నెల్లూరు జిల్లాకు చెందిన మధు సూదన రావు కుటుంబాన్ని పరామర్శించింది అనన్య. తనకు తోచినంత సాయం చేస్తూ అందరి మన్ననలు పొందుతున్న ఈ ముద్దుగుమ్మ తాజాగా ఇన్ స్టా స్టోరీస్ లో ఒక పోస్ట్ షేర్ చేసింది. ' ఫ్యాషన్ డిజైనర్ కోసం వెతుకుతున్నాను. 0-6 సంవత్సరాల అనుభవం ఉన్నవారు ఎవరైన సరే.. దయచేసి మీ రెజ్యూమ్‌ను %జూ=జుజు=వుఏహీూచీూఉ.×చీ% కు పంపండి. దయచేసి %ఐవీ% చేయవద్దు' అని అందులో పేర్కొంది. మొత్తానికి అనన్య ఫ్యాషన్ డిజైనర్స్‌కి బంపర్ ఆఫర్ ఇచ్చింది. ఈ అవకాశాన్ని మిస్ చేసుకోకండి మరి.


## లండన్‌లో రామ్‌చరణ్‌ను కలిసిన ప్రఖ్యాత బాక్సర్ జూలియన్ ఫ్రాన్సిస్



ప్రసిద్ధ నటుడు రామ్ చరణ్ ఇటీవల లండన్ పర్యటనలో భాగంగా కొన్ని ప్రత్యేక సంఘటనలకు సాక్షి అయ్యారు. లండన్‌లో, రామ్ చరణ్ తన మైనపు విగ్రహాన్ని ప్రఖ్యాత మేడమ్ టూస్సాడ్స్ మ్యూజియంలో ఆవిష్కరించారు. ఈ ఘనమైన సందర్భాన్ని %=ఖఎ జష్ట్రుతీఖఅ% కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకున్నారు.ఈ ప్రత్యేక కార్యక్రమంలో చరణ్ తన భార్య ఉపాసన, కుమార్తె క్లీంకార, మరియు తల్లిదండ్రులు చిరంజీవి, సురేఖ కూడా ఆయనతో పాటు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా, చాలా మంది ఫ్యాన్స్, మీడియా ప్రతినిధులు ఈ ఘనతను చూస్తూ హర్షం వ్యక్తం చేశారు. మేడమ్ టూస్సాడ్స్ మ్యూజియంలో రామ్ చరణ్ విగ్రహం స్థాపించడాన్ని అభిమానులు అద్భుతంగా అభినందించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో దూసుకుపోతున్నాయి.మరో ఆసక్తికర సంఘటనగా, రామ్ చరణ్‌ను బ్రిటిష్ బాక్సింగ్ దిగ్గజం జూలియన్ ఫ్రాన్సిస్ కూడా కలిశారు. జూలియన్ ఫ్రాన్సిస్, ఐదు సార్లు హెవీ వెయిట్ ఛాంపియన్‌గా, నాలుగు సార్లు కామన్వెల్త్ ఛాంపియన్‌గా విజయం సాధించిన బాక్సర్. ఈ సందర్భంలో జూలియన్, రామ్ చరణ్‌ను తన బాక్సింగ్ బెల్ట్‌ను భుజంపై వేసుకోవాలని కోరారు. ఈ సరదా మరియు అందమైన క్షణం ఆంధ్రప్రదేశ్‌కి చెందిన అభిమానులు, తెలుగు సినిమా ప్రేక్షకులందరికీ ఆనందాన్ని ఇచ్చింది. ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అవుతున్నాయి.ఈ లండన్ పర్యటన రామ్ చరణ్ మరియు అతని కుటుంబం కోసం ఒక అద్భుత అనుభవంగా మారింది. ప్రత్యేకంగా, మేడమ్ టూస్సాడ్స్‌లో అతని విగ్రహం ఏర్పాటు చేయడం, రామ్ చరణ్ కోసం ఒక గొప్ప ఘనత. అలాగే, జూలియన్ ఫ్రాన్సిస్‌తో సమావేశం, వీరి మధ్య ఉన్న స్నేహపూర్వక సంబంధాన్ని మరోసారి ప్రదర్శించింది.ప్రస్తుతం, రామ్ చరణ్ సినిమాలు మరియు వివిధ కార్యక్రమాలలో తన విశేష ప్రదర్శనతో మనసు నెమ్మదిగా సంపాదిస్తున్నారు. ఈ పర్యటనను అనుసరించి మరిన్ని ఆసక్తికర అంశాలు సమకూరే అవకాశం ఉంది. ఇక, సోషల్ మీడియాలో రామ్ చరణ్ ఫోటోలు మరియు వీడియోలు అభిమానుల మన్ననలు పొందుతూ, ఈ సంఘటనలు మరింత ప్రాచుర్యం పొందుతాయి.రామ్ చరణ్ యొక్క లండన్ పర్యటనలో ఉన్న ఈ వివిధ సంఘటనలు, ఆయన ప్రొఫెషనల్ జీవితం, మరియు వ్యక్తిగతంగా ఆయన పొందిన విజయాలను మరింత ప్రచారం చేస్తాయి. ఇది రామ్ చరణ్ అభిమానులకు ఒక అద్భుతమైన అనుభవం కావడం ఖాయం.




## మెగాస్టార్‌పై జాలి చూపించిన నయనతార.. ఎంత డిస్కౌంట్ ఇచ్చిందంటే..!



లేడి సూపర్ స్టార్ నయనతార గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. ఈ అమ్మడికి తెలుగులోను, కోలీవుడ్‌లోను మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. హీరోలకి ధీటుగా పారితోషికం అందుకుంటుంది నయనతారు. మరోవైపు సినిమా ప్రమోషన్స్‌లో పెద్దగా పాల్గొనదు. ఈ మధ్య నయనతార సీనియర్ హీరోల సరసన నటిస్తుంది. పారితోషికం విషయంలో ఏ మాత్రం కాంప్రమైజ్ కాని నయనతార ఇప్పుడు చిరంజీవి కోసం ఓ మెట్టు దిగిందని అంటున్నారు. త్వరలో మెగాస్టార్ చిరంజీవి.. అనీల్ రావిపూడి దర్శకత్వంలో ఓ మూవీ చేయనున్నాడు. సంక్రాంతికి వస్తున్నాం వంటి భారీ కమర్షియల్ సక్సెస్ తర్వాత అనీల్ రావిపూడి చేస్తున్న చిత్రమిది.ఈ చిత్రంలో కథానాయికగా లేడి సూపర్ స్టార్ నయనతారని ఎంపిక చేశారు. అయితే సినిమాకు సంతకం చేసేటప్పుడు కొన్ని కండిషన్స్ పెట్టే అలవాటు నయనతారకు ఉంది. అందులో ముఖ్యమైనది పబ్లిసిటీ ప్రోగ్రామ్స్, ఇంటర్వ్యూలు వంటివి తనకు కుదరవని చెబుతుంది. కాని చిరంజీవి సినిమా కోసం ఓ మెట్టు దిగి ప్రమోషన్‌లో పాల్గొనమందని అంటున్నారు. ఇటీవల చెన్నై వెళ్లిన అనిల్ రావిపూడి%౫% నయన్ మీద స్పెషల్ వీడియో షుట్ చేసి వచ్చారు. దీనిని బట్టి ఆమె సినిమా ప్రచార కార్యక్రమాలలో పాల్గొనే అవకాశం ఉందని అంటున్నారు.ఇక మరో విషయం ఏంటంటే చిరంజీవి %-% అనిల్ రావిపూడి సినిమా కోసం నయనతార 18 కోట్ల రూపాయల రెమ్యూనరేషన్ డిమాండ్ చేసిందని ఆ మధ్య ప్రచారం జరిగింది. సౌత్ సినిమా ఇండస్ట్రీలో 10 కోట్లకు పైగా రెమ్యూనరేషన్ తీసుకున్న హీరోయిన్‌గా నయన్ రికార్డ్ క్రియేట్ చేశారు. అయితే ఇప్పుడు చిరంజీవి సినిమా కోసం నయనతార కేవలం 6 కోట్ల రూపాయలు తీసుకోవడానికి సిద్ధమైందట. చిరు సినిమా కోసం ఆవిడ స్పెషల్ ఇంట్రెస్ట్ చూపించడం చూసి అందరు ఆశ్చర్యపోతున్నారు. ఇక నయనతార నటించిన చివరి తెలుగు సినిమా గాడ్ ఫాదర్ కాగా, అందులో ఆవిడ సిస్టర్ రోల్ చేశారు. అంతకు ముందు హిస్టారికల్ వార్ డ్రామా 'సైరా నరసింహారెడ్డి' సినిమాలో హీరోయిన్ రోల్ చేశారు.

## ప్రభాస్ రాజా సాబ్ .. ఊహించని గ్రాఫిక్స్ తో భయపెట్టడానికి రెడీ అవుతున్న మారుతి..?



పాన్ ఇండియ హీరోప్రభాస్మారుతి కాంబినేషన్ లో వస్తున్న సినిమారాజా సాబ్.. ఈ సినిమా ను మొదట్లో ఎంతో చిన్నగా చూసారు అందరూ ఫ్యాన్స్ తో సహా .కానీ తర్వాత సీన్ అంత మారిపోయింది .. ఈ సినిమా మీద ఆసక్తి పెరుగుతూ పోయింది . ఎందుకంటే ప్రధానంగా ప్రభాస్ ను ఇలా కామెడీ జానర్ లో చూసి చాలా కాలం అవుతుంది . సీరియస్ యాక్షన్ సినిమా లే కాకుండా ఇలాంటి సినిమా చేస్తే వేరే లెవల్లో ఉంటుంద ని ఇప్పుడు అంతా భావిస్తున్నారు .. అయితే రాజా సాభ్ సినిమా లో సిజి వర్క్ చాలా అంటే చాలా ఉంది .. సినిమా లో కంప్యూటర్ గ్రాఫిక్స్ ఏఐ క్రియేషన్స్ కు లిమిట్ లేద ని కూడా తెలుస్తుంది .. అలాగే ఈ సినిమా కోసం చాలా జంతువు లను ఏఐ లో క్రియేట్ చేశారట వాటి లో గుడ్లగూబలు , పాములు ఇలా ఎన్నో ఉన్నాయి అని కూడా అంటున్నారు . డైరెక్టర్మారుతి తయారు చేసిన స్టోరీ హార్రర్కామెడీ .. అయితే ఇందులో ఇలాంటి జంతువులు అన్నీ ఏమిటో ? వాటి తో ఏం చేయబోతున్నారు అన్న ఆసక్తి రోజురోజుకి పెరిగిపోతుంది .. అయితే ప్రస్తుతం ఈ సినిమా షుట్ హైదరాబాద్ చుట్టుపక్కల జరుగుతుంది .. సంజయ్ దత్ మీద కొన్ని కీలకసన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు మరికొద్ది రోజుల్లో ప్రభాస్ కూడా ఈ సినిమా షుటింగ్లో అడుగు పెట్టబోతున్నారు .. ఇలా నెలరోజుల ఈ సినిమా షుట్ పాటలు బ్యాలెన్స్ ఉంది .. అయితే రాజా సాబ్ సినిమాను ఈ ఏడాది చివర్లో ప్రేక్షకులు ముందుకు తీసుకురావాలని పీపుల్ మీడియా ప్రయత్నం చేస్తుంది ..

TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339